ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శనివారం 23, మార్చి 2024 16 పేజీలు



## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 34

సహర్
ఉ॥ 05 : 03

## రాములోరి కళ్యాణానికి ఆహ్వానం

**సీఎస్, కమిషనర్‌ను కలిసిన దేవస్థానం అధికారులు**



2వ పేజీలో...

# మెటల్ దందాలో.. 'రాధా' కృష్ణ లీలలు!



## అనుమతులు నిల్.. కలెక్షన్ ఫుల్...

ఆ ఐదుగురికి సంబంధంలేదు అంతా తానే అంటున్న రాధా
మద్యం నుండి మెటల్ వరకు సిండికేట్ దందా
ప్రశ్నిస్తే సిండికేట్ నుండి హెచ్చరికలు
మట్టిపొరల నుండి వచ్చిన సుద్దరాయితో దోపిడి
కోట్లవ్యాపారం జరిగినా గ్రామపంచాయతీకి ఆదాయం సున్నా
ప్రభుత్వ ఖజానాకు చిల్లుపడినా నాకేంటంటున్న మైనింగ్‌శాఖ
"శ్రీ"కారం ఆధ్వర్యంలో మెటల్‌దందాపై జిల్లా కలెక్టర్ సీరియస్..?



**ప్రభాతవార్త ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతారాంపురం సమీపంలోని గొల్లగూడెం పంచాయతీలో అక్రమ మెటల్‌దందా నిర్వహిస్తున్నారని "ప్రభాతవార్త" ప్రచురించిన వరుస కథనాలతో మెటల్‌మాఫియా సభ్యులమధ్య ఉరుకుల పరుగులు మొదలయ్యాయి. గొల్లగూడెం పంచాయతీలో సీతారామప్రాజెక్టు కాలువ సమీపంలో ఏర్పాటు చేసిన ఎటువంటి అనుమతులు లేని క్రషర్ మిల్లునుండి అక్రమంగా లక్షలాది క్యూబిక్ మీటర్ల నాసిరకం మెటల్‌ను తరలించి కోట్లాదిరూపాయల అక్రమ ధనార్జనను కూడగడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన తరుణంలో ప్రభాతవార్త క్షేత్రపరిశీలనలో అనేక విస్మయం కలిగించే వాస్తవాలు చోటుచేసుకున్నాయి. ఇట్టి పరిశీలనకు వెళ్లిన వార్తాపాత్రికేయులతో ఐదుగురు సభ్యులు సిండికేట్‌గా ఏర్పడి నిర్వహిస్తున్న అక్రమ మెటల్ దందాకు చెందిన వారిలో ఒకరు(రాధా) తమ్ముడు అని సంభోదిస్తూ

2వ పేజీలో...

# నామ మాత్రమేనా?

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఎన్నికలనేగానే సాధారణంగా ఒక యుద్ధ వాతావరణం తలపిస్తోంది. ఎత్తులు, పైఎత్తులు, ధన ప్రవాహం, సామాజిక సమీకరణలు, ఆపై నేతలను తమ వైపు తిప్పుకొనే ఎత్తుగడలు ఉంటాయి. గెలిపే లక్ష్యంగా ప్రయాణం కొనసాగుతూఉంటుంది. కానీ ఈ సారి పార్లమెంటు ఎన్నికలు ఖమ్మంలో నామమాత్రంగానే ఉండనున్నాయి. రాష్ట్రం మొత్తం ఒకలా ఉంటే ఖమ్మం పార్లమెంటు ఎన్నికల పరిస్థితులు మరోలా ఉన్నాయి. ఈ సీటు ఎవ్వరి గెలుస్తారోనన్నా భరోసాను ఓటర్లు ముందుగానే తమ తీర్పును రిజర్వ్ చేశారు. ప్రత్యర్థి ఎవరు అన్నదానిపై సమీకరణలు మారుతూ ఉంటాయి. కాని ఖమ్మం లోక్‌సభ స్థానంలో అందుకు భిన్నంగా ఉంది. బిఆర్ఎస్ పార్టీ నుంచి పార్లమెంట్ పార్టీ నేత సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు మరోసారి ఎన్నికల బరిలో దిగుతున్నట్లు బిఆర్ఎస్‌పార్టీ అధినేత కెసిఆర్ నామ నాగేశ్వరరావు పేరును ప్రకటించారు. ఇంతవరకు బాగానే ఉంది. సీటు కోసం ఫైట్ చేసే నేతలను

ఖమ్మంలో గులాబీవనంకు గడ్డుకాలం
బిఆర్ఎస్ నేతల్లో అభద్రతాభావం
నేతలు కారులో ప్రయాణిస్తూనే హస్తంకు అభయం
తీర్పు రిజర్వుడు



2 లో..

# డబ్బులా.. చిల్లపెంకులా



2వ పేజీలో...

రూ.కోట్ల విలువైన ధాన్యం.. మిల్లుల్లో మగ్గుతున్నదా
ఇంతకీ భౌతికంగా ఆ నిల్వలున్నట్లేనా
ఉంటే సిఎంఆర్ డెలివరీ ఎప్పుడిస్తారు
రైతులనుంచి ఎక్కడైనా మిల్లర్లు నేరుగా కొనుగోళ్లు చేశారా
సివిల్‌సప్లయిస్ వారి నివేదికలు ఏం చెబుతున్నాయి
ఖమ్మం జిల్లాలో గందరగోళ పరిస్థితులు

**సత్తుపల్లి, ప్రభాతవార్త**

ధాన్య సేకరణ-మిల్లింగ్., ఈ ప్రక్రియ దశాబ్దాలుగా కొనసాగుతున్నదే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త అజమాయిషీతో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా దేశ ప్రజలందరికీ ఆహారాన్ని సమకూర్చడం ప్రధానోద్దేశ్యం. ఈ మహత్తర కార్యాన్ని పబద్ధందీగా నడిపేందుకు "జాతీమ ఆహార భద్రతా చట్టం-2013" ని రూపొందించుకున్నాం కూడా. ఒకరకంగా ఎమర్జన్సీగానే పరిగణిస్తారు. ఇందులో అక్రమాలకు తావుండకుండా కేంద్ర రాష్ట్ర

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత..!



16వ పేజీలో...

# మెటల్ దందాలో "రాధా"కృష్ణలీలలు..!!

## (మొదటి పేజీ తరువాయి..)

ఈ ప్రాంతంలో మద్యం, ఇసుక, మెటల్ వంటి అక్రమ వ్యాపారాల నిర్వహణలో సిండికేట్ వ్యవహారాలన్నీ నేనే చూస్తాను.. మీకేం కావాలి చెప్పండి, లేదంటే మా సిండికేట్ ఆగ్రహానికి మీరు తట్టుకోలేరు అంటూ సంబోధిస్తూ సున్నితమైన హెచ్చరికలు జారీచేసిన సంఘటన చోటుచేసుకుంది. అంటే.. పినపాక నియోజకవర్గంలో జరిగే అనేక ఇల్లీగల్ వ్యవహారాలలో కొంతమంది సభ్యులు సిండికేట్‌గా ఏర్పడి సామధాన దండోపయాలు ఉపయోగించి ఇటు ప్రభుత్వ అధికారులను, అటు ప్రజాప్రతినిధులను, పాత్రికేయులను చెప్పుచేతల్లో ఉంచుకొని మూడుపువ్వులు ఆరుకాయలుగా అక్రమ దందాలను కొనసాగిస్తున్నారనడంలో అతిశయోక్తి కాదు.

**– అనుమతులు నిల్.. కలెక్షన్ ఫుల్...:**

ఒక ప్రాంతంలో ఒక సంస్థ గానీ, ఒక వ్యక్తిగాని ఒకవ్యాపారం ప్రారంభించాలంటే దానికి సంబంధించిన అనుమతులు సంబంధిత అధికారులనుండి, గ్రామపంచాయతీల నుండి పొందవలసి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న భారీస్థాయి క్రషర్‌మిల్లు వ్యవహారంలో మైనింగ్ శాఖ నుండి గానీ, పంచాయతీ కార్యాలయం నుండి గానీ ఎటువంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తు ఎటువంటి నిర్మాణాలకు పనికిరాని నాసిరకం మెటల్‌ను ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి పనులకు సరఫరాచేసి కోట్లరూపాయలను జేబులు నింపుకుంటున్నారు. గతంలో చెప్పినట్లుగా సీతారామప్రాజెక్టు కుడికాలువ నిర్మాణం పనులకు అవసరమైన మెటల్‌ను సరఫరా చేస్తామని మెగా సంస్థతో ఏర్పాటు చేసుకున్న ఒప్పందంను మెటల్ క్వాలిటీ లేనందున ఆ సంస్థ వారు రద్దుచేసుకున్నట్లు సమాచారం. అట్టి సరఫరాకోసం తయారుచేసిన లక్షల క్యూబిక్ మీటర్ల నాసిరకం మెటల్‌ను ఆంధ్రప్రాంతంలో నెల్లిపాక నుండి కుంట మార్గంలో నిర్మిస్తున్న జాతీయ రహదారికి తరలించి కోట్లాదిరూపాయలు అక్రమార్జనకు పాల్పడుతున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉంటున్నారంటే ఇందులో వారి వాటా ఎంతా అని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి.

**–మట్టిపొరల నుండి వచ్చిన సుద్దరాయితో దోపిడి...:**

సీతారామ ప్రాజెక్టు కుడికాలువ తవ్వకాలలో మట్టిపొరలలో బయటపడ్డ సుద్దరాయిని క్రషర్‌గా మలిచి ప్రభుత్వం నిర్వహించే అనేక నిర్మాణాలకు, ప్రైవేటు వ్యక్తులు నిర్మించుకునే నిర్మాణాలకు సరఫరాచేసి సొమ్ముచేసుకుంటున్నా ఈ అక్రమ మెటల్‌దందా సభ్యులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. మట్టి పొరల్లో బయట పడ్డ సుద్దరాయి నిర్మాణరంగానికి పనికి రాదని, అట్టిరాయిలో నాణ్యతాలోపాలు ఉంటాయని, ఏ వ్యక్తిని అడిగినా ఉత్తిగనే చెబుతారు. కానీ నేషనల్ హైవేలో పనిచేసే అధికారులు కానీ, ప్రభుత్వ నిర్మాణాలు పర్యవేక్షించే ఇంజనీరింగ్ అధికారులు గానీ కళ్లుండి కబోధులుగా దగ్గరుండి మరీ ఇటువంటి నాసీరకం మెటల్‌ను అనుమతిస్తున్నారంటే ఇందులో వారి మతలబు ఏమిటోనని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

**–కోట్లవ్యాపారం జరిగినా గ్రామపంచాయతీకి ఆదాయం"ం"..:**

తమ గ్రామపంచాయతీ పరిధిలో కోట్లరూపాయల్లో వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారని, మా పంచాయతీకి ఎటువంటి పన్నులు చెల్లించడం లేదని గొల్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావల్య సీలు ప్రభాతవార్తవద్ద వాపోయారు. ఏ గ్రామపంచాయతీ పరిధిలోనైనా పరిశ్రమలుగానీ, ఇసుక రీచ్‌లుగానీ, క్రషర్ మిల్లులుగానీ వ్యాపార కార్యకలాపాలుగానీ నిర్వహిస్తుంటే వాటిపై ఆ సంబంధిత గ్రామపంచాయతీకి పన్నుల రూపంలో పుష్కలమైన నిధులు సమకూరుతాయి. కానీ, గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు సంవత్సరంలో ఇరవైకోట్ల రూపాయల మెటల్ విక్రయాల లావాదేవీలు జరిగినా గ్రామపంచాయతీకి ఒక్కరూపాయి ఆదాయం రాకపోవడం చాలాబాధాకరమని, దీనిపై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి గ్రామపంచాయతీకి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ తమ జేబులు నింపుకుంటున్న అక్రమ మెటల్ దందా నిర్వహిస్తున్న క్రషర్‌మిల్లుపైకానీ, వారు నిర్వహిస్తున్న వ్యాపారంపైగానీ మైనింగ్‌శాఖ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంపట్ల ఆంతర్యం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ప్రభాతవార్త ప్రతినిధి చరవాణి ద్వారా మైనింగ్ ఏడీ దినేష్‌ను వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించకపోవడం గమనార్హం.

**–"శ్రీ"కారం ఆధ్వర్యంలో మెటల్‌దందాపై జిల్లా కలెక్టర్ సీరియస్..?**

బుధవారం వార్తా జాతీయపత్రికలో ప్రచురితమైన "శ్రీ"కారం ఆధ్వర్యంలో మెటల్‌దందా శీర్షికపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత అధికారులకు మెమోజారీచేసినట్లు సమాచారం. తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ జరిపి సంబంధిత నిర్వాహకులపై చర్యలు తీసుకోమన్నట్లు సమాచారం.

# "నామ" మాత్రమేనా...?

చూసాం.నాకు సీటు కావాలని పైరవీలు చేసేవారిని చూశాం.కాని ఖమ్మంలో మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు కనిపిస్తున్నాయి.నాకు సీటు వద్దుబాబో అనే పరిస్థితికి దారితీసాయంటే ఇక్కడ గెలుపు ఓటముల అంశం ఏ స్థాయిలో ఉందో ఆయా నేతలకు ముందే తెలిసిన్నట్లుంది. అందుకేనెమో బిఆర్ఎస్ శిభిరంలో అభద్రతా భావం కొట్టవచ్చినట్లు కనిపిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఒకసారిగా సమీకరణలు మారిపోయాయి.నిన్నమొన్నటి వరకు కెసిఆర్‌పార్టీ దూకుడు మీద ఉండేది.ఎన్నిక ఏదైనా గెలుపు బిఆర్ఎస్ పార్టీదే అన్నట్లుగా ఉంది.కాని కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో పరిస్థితులు తలక్రిందులయ్యాయి. బిఆర్ఎస్ పార్టీ కేవలం ప్రాంతీయ పార్టీగా ఉండటం ఆపై అధికారాన్ని కోల్పోవటం ఆపార్టీకి మైనస్‌గానే చెప్పుకోవాలి. నామ నాగేశ్వరరావు పోటి ఖాయమైనప్పటికి ఆయన ఎందుకో అంతగా పోటిపై ఆసక్తి చూపించకపోవడం ,క్యాడర్‌లో ఉత్సాహం సన్నగిల్లడం,బలమైన ఓటు బ్యాంకును క్రమక్రమంగా కోల్పోతూ ఉండటం వంటి ఘటనలు అభ్యర్దిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నట్లు ఉంది.

**సొంత పార్టీ నేతలు సహకరిసా్తరా...? :** బిఆర్ఎస్ పార్టీలో నామ నాగేశ్వరరావు తిరుగులేని నాయకునిగా చెలామణి అవుతూ వచ్చారు.ఆ పార్టీకి ఢిల్లీ స్థాయిలో పార్లమెంటరీ పార్టీ నేతగా వెలుగొందారు. కెసిఆర్ ఏ సభ పెట్టినా,పక్కనే నామ నాగేశ్వరరావు కూర్చునే స్థాయికి ఎదిగారు.కాని స్థానికంగా పరిస్థితులను పరిశీలిస్తే అందుకు భిన్నంగా వస్తూ ఉన్నాయి.జిల్లా మంత్రిగా పువ్వాడ అజయ్‌కుమార్ రంగ ప్రవేశం చేయడంతో నామకు క్రమక్రమంగా చెక్‌పెడుతూ వస్తున్నట్లు తన బలాన్ని బలగాన్ని డ్యామేజ్ చేస్తూ ఖమ్మంలో ఉనికి లేకుండా చేస్తున్నట్లు గతంలో ఆయా పార్టీల నేతలు తమ ప్రసంగాల్లో వారి విభాగశైలిలో స్పష్టం చేశారు.నామ నాగేశ్వరరావును ఒక ఉత్సవ విగ్రహంలా చూశారు. ఎక్కడ కూడా ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలకు అవకాశం ఇవ్వలేదు.కనీసం స్థానికంగా తిరగాలన్నా కూడా ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవా ల్సిన పరిణామాలు ఎదురుకా వడం నామకు గతంలో మింగుడు పడని అంశంగా ఏర్పడింది.ఇటీవల జరిగిన ఆసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఓటమి పాలయ్యారు. మరోసారి పార్లమెంట్ ఎన్నికల్లో నామ నాగేశ్వరరావు తన భవితవ్యాన్ని తెలుసుకునేందుకు ఎన్నికల బరిలో దిగుతున్నారు.నిన్న మొన్నటి వరకు నువ్వా నేనా అన్నట్లుగా నామ వర్సెస్ పువ్వాడ వర్సెస్ అన్నట్లుగా ఒకే పార్టీలో స్వపక్షంలో విపక్షంలా ఉన్న నేతలు ఈ సారి జరిగే పార్లమెంటరీ ఎన్నికల్లో ఏ మేరకు కలిసి పనిచేస్తారో అన్న సందేహం ప్రతి ఒక్కరిలో ఉంది.వాస్తవంగా ప్రత్యర్ధి పనితీరుపై వారి కార్యకలాపాలపై ఓటు బ్యాంకు తీరు తెన్నులపై గెలుస్తామో లేదో ఆధారపడి ఉంటుంది.కానీ ఖమ్మంలో మాత్రం అందుకు వ్యతిరేకంగా విభిన్న కోణంలో పరిశీలించినప్పుడు సొంత పార్టీ నేతలే కారులో ప్రయాణం సాఫీగా చేస్తారో లేదో సందేహంగానే కనిపిస్తున్నాయి.ఎవ్వరు ఎక్కడా చేజారిపోతారో అనే అనుమానాలు కూడా లేకపోలేదు.

**గులాబీ నేతల్లో అభద్రతాభావం:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, కేంద్రంలో ఇటు బిజెపితోగాని అటు కాంగ్రెస్‌తోగాని సఖ్యత లేకపోవడం ఎటు చూసినా శత్రువులే అడ్డుపడుతుండటం వెరశి గులాబినేతలకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది.గెలుస్తామో లేదో అనే అభద్రతాభావంలో ఉన్నట్లు తెలుస్తోంది.నిన్న మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పార్టీ కార్యకర్తలతో కళకళలాడేది.నేడు ఆ పరిస్థితులు కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదు.పట్టుమని బహిరంగ సభ ఏర్పాటు చేస్తే సక్సెస్ అవుతుందో లేదో నన్నా భయం నేతల్లో వెంటాడుతోంది.ఎన్నికలు వచ్చాయంటే నాలుగు ఓట్ల కోసం నలువైపులా తిరుగుతారు.గడపగడపకు వెళ్లి తమకు ఓటు వేయాలని అభ్యర్ధిస్తారు.వేస్తారులో అనే నమ్మకం రెట్టింపు అయి ప్రచారంలో దూకుడు పెంచుతారు.కాని ఆ పరిస్థితులు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర ్గ వ్యాప్తంగా కనిపించడం లేదు. బిఆర్ఎస్‌కు బలమైన క్యాడర్ ఉన్నప్పటికి వాటిని ఓటు బ్యాంకుగా మలుచుకోలేని ధైనస్థితి ఏర్పడింది.ఇప్పుడిప్పుడే క్షేత్రస్థాయిలో ఎవరికి వారుగా ఒక నిర్ణయానికి వచ్చేస్తున్నారు. ఈ పార్టీలో కొనసాగితే తమ మనుగడకే ప్రమాదమని ఎవరుకు వారుగా పార్టీని పక్కనబెట్టే నిర్ణయాన్ని వచ్చేస్తూ ఉండటం ఆ పార్టీకి కొంత మైనస్‌గానే చెప్పుకోవాలి. క్షేత్ర స్థాయిలో దూకుడుగా పనిచేస్తే రేపు ఎదురయ్యే పరిణామాలకు బలమైన నేత తోడు ఉంటారులే అనుకుంటే అటువంటి నాయకుడు కనిపించడం లేదు.అందుకే గులాబి శిభిరంలో అభద్రతాభావం వెంటాడుతూ వస్తుంది.కోట్లు ఖర్చు పెట్టినా గెలుస్తామనే నమ్మకం ఆ క్యాడర్‌లో లేకపోవడం బాధకరంగానే చెప్పుకుంటున్నారు.

**క్యాడర్ కారులో ప్రయాణిస్తూనే హస్తంకు అభయం:** ఖమ్మంలో రాజకీయ సమీ కంణలు తలక్రిందులవుతున్నాయి.ఎవ్వరు ఏ పార్టీలో ఉన్నారో ఎవ్వరు ఎటువైపు పని చేస్తున్నారో పసిగట్టలేని దయనస్థితి ఏర్పడింది.నిన్న మొన్నటి వరకు జై కొట్టిన నాయకులు లోలోన ఎవరకు సై అంటారో తెలుసుకోలేని గందరగోళ పరిస్థితులు ఏర్పడు తున్నాయి. గులాబీ కారులో ప్రయాణం చేస్తున్నట్లే కొందరు నేతలు కటి ంగ్ ఇస్తు న్నారు. కానీ లోలోన మాత్రం హస్తం పార్టీకి అభయమిస్తున్నట్లు ఆ పార్టీ నేతలే గుసగు సలాడుతున్నారు.పైకి మాత్రం పార్టీలోనే ఉన్నట్లు ప్రచారం చేసు్తన్నారు.కానీ అంతర్గ తంగా మాత్రం అటువంటి పనితీరు ఎక్కడా కూడా కనిపించడం లేదు.ప్రత్యర్ధి పార్టీకి అభయ హస్తం అందించేలావారి పనితీరు ఉండటమే అందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

**నామకు గడ్డుకాలం:** నామ నాగేశ్వరరావు బలమైన అభ్యర్ధి అనటంలో సందేహమే లేదు. కానీ కాలం మారుతున్న కొద్ది పరిస్థితులు అందుకు అనుకూలించడం లేదు. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని ఉన్నట్లు నామ నాగేశ్వరరావు చుట్టూ మిత్రసైన్యం కంటే శత్రుసైన్యమే ఆ పార్టీ నుంచే వ్యక్తం కావడం జీర్ణించుకోలేని పరిస్దితులు వినపడుతున్నాయి.ఒక గ్రామమో లేక ఒక మండలమో ఒక నియోజకవర్గమో అనుకుంటే గెలుపు కోసం ఎందాకైనా ప్రయత్నం చేసి పోరాడవచ్చు.కాని 7నియోజకవర్గాన్ని కలుపుకొని ఒక తాటి పైకి క్యాడర్‌ను ఓటర్లను తీసుకురావడం అంటే ఆషామాషి విషయం కాదు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో ప్రచారం చేసిన, ప్రతి ఓటరుకు ఎంతో కొంత డబ్బుజెప్పి తాయిలాలు చేరవేసిన కూడా అవి ఓటర్లకు సక్రమంగా అందుతాయో లేదో కూడా తెలియని ధైనస్థితి ఏర్పడింది.

**జిల్లాలో ముగ్గురు బలమైన మంత్రులు :** రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే సాధారణంగా ఆ పార్టీ వైపు మొగ్గు ఉంటుంది. జిల్లాలో ముగ్గురు బలమైన మంత్రులు ఉన్నారు.ఓ వైపు సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు, మరోవైపు కాంగ్రెస్‌లో తిరుగులేని నాయకుడుగా చెలామణి అవుతున్న భట్టి విక్రమార్క, మరోవైపు ప్రజల్లో విశేష ఆదరణ కలిగి ఉన్న నేతగా పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ ముగ్గురు ఒకే జిల్లాలో మంత్రులుగా కొనసాగుతున్నారు.వీరి దాటికి ఎదురొచ్చే పరిస్దితులు లేవు.ఖమ్మం నియోజకవర్గం సా ్థనం నుంచి సోనియాగాంధీని లేదా రాహుల్‌గాంధీని మరోవైపు ప్రియాంక గాంధీ వంటి వారిని ఈ స్థానం నుంచి పోటి చేయాలని తలంచారు. అటువంటి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభంజనం ఏ స్థాయిలో ఉంటే అగ్రనేతలను ఇక్కడ దింపడానికి ప్రయత్నాలు చేశారో అందరికి తెలిసిందే. అటువంటి నియోజకవర్గంలో ఇప్పటి వరకు కాంగ్రెస్‌కు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కంచుకోటలా వస్తూ ఉంది.రాష్ట్ర మొత్తం ఎలా ఉన్నా ఖమ్మం నియోజకవర్గం మాత్రం కాంగ్రెస్‌కు పెట్టని కోటలా వస్తుంది.నామ నాగేశ్వరరావు కూడా తనలో తాను పోటి చేయకుంటే బాగుండని ఇప్పుడున్న పరిస్థితులు తనకు అనుకూలంగా లేవని క్యాడర్ కూడా సహకరించే పరిస్దితిలో లేరని ఎంత కష్టపడ్డ ఫలితం వస్తుందో రాదో అనే సందేహంలో ఉండి ఉండవచ్చు.తలకు మించిన భారం ఓ వైపు ఓడిపోతే మనోవేదన మరో వైపు ఉంటుందా అనే ఆలోచన కూడా చేసి ఉండవచ్చు.ఏది ఏమైనా నామ నాగేశ్వరరావుకు ప్రస్తుతం ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో గడ్డు పరిస్దితిని ఎదుర్కొంటారో అనటంలో ఎటువంటి సందేహమే లేదు. ప్రజలు కూడా తీర్పును రిజర్వు చేసి ఉంచారు.ఫలితాలు ఎలా ఉంటాయో జూన్ 4వరకు వేచి చూడక తప్పదు మరి....

# డబ్బులా చిల్లపెంకులా

## (మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వాలు చాలా కట్టుదిట్టంగా కన్నేసి ఉంచడం మనకు తెలిసిందే. ఈ క్రమంలో మన తెలంగాణా భూభాగంలోనే ప్రతీ ఏటా ఖరీఫ్-రబి సీజన్స్‌లో రైతులనుంచి వివిధ ప్రభుత్వ ఏజన్సీలు ధాన్య సేకరణ చేసి, సామర్ధ్యంగల పలు రైస్‌మిల్లులకు వాటి కెపాసిటీని బట్టి కస్టమ్‌మిల్లింగ్ రైస్ కోసం కేటాయింపులు ఇవ్వడం ఏటా జరిగేదే. గరిష్ఠంగా రెండు మాసాల్లో తిరిగి బియ్యం ఆడేసి ఎఫ్‌సిఐ తిరిగి పంపాలి. ఇందులో ఎక్కడ తేడా వచ్చినా, సివిల్‌సప్లయిస్ వారు కఠినంగా వ్యవహరిస్తారు. కానీ 2022-2023 ఖరీప్-రబి సీజన్ నుంచి వ్యవస్థ గాడి తప్పింది. ఫుడ్‌కార్పొరేషన్ గోదాములెక్కడా ఖాళీ లేక మిల్లులకు పంపిన ధాన్యాన్ని ఆడవద్దని గత ఏడాదిలో కెసిఆర్ సర్కారే మౌఖికంగా ఆదేశాలిచ్చిన విషయాన్ని ప్రభాతవార్త ఇదివరకే చెప్పడం జరిగింది. దీంతో అంతా తల్లకిందులైంది. సకాలంలో జరగాల్సిన మిల్లింగ్ నిలిచిపోయింది. నెలల తరబడి ధాన్యం మిల్లుల్లో నిల్వ ఉండిపోవడంతో డ్యామేజ్ భారీగా ఉండి ఆయా మిల్లర్లు నష్టపోవాల్సిన దుస్థితి దాపురించింది. ఐతే ఇది 2023 నాటి చరిత్ర అనుకుంటే పొరపాటే. ఈ అవస్థలు నేటికీ కొనసాగుతున్నాయి. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గరిష్ఠంగా 64 రైస్ మిల్లుల్లో రూ.కోట్ల విలువైన ప్యాడి.,మిల్లింగ్ కి నోచుకోక సెగలు కక్కుతున్నట్లు సివిల్‌సప్లయిస్ వారు విడుదల చేసిన నివేదికలు చెబుతున్నాయి. వారి గణాంకాల ప్రకారం నిజంగా ఆ కన్‌సైన్‌మెంట్ అలానే మిల్లుల్లో మగ్గుతున్నదా, లేక మరోమార్గంలో సర్దుబాట్లు జరిగాయా అనేదే ఇప్పుడు అంతా అనుమానంగా ఉన్నది. దీని పూర్వాపరాలిలా ఉన్నాయి.

**రూ.కోట్ల ధాన్యం డెలివరీ కాలేదు**

ఖమ్మం జిల్లా సివిల్ సప్లయిస్ వారి నివేదికల ప్రకారం మొత్తం 64 మిల్లుల్లో ప్రస్తుతం 3269 ఎసికెల ధాన్యం నిల్వలు మిల్లింగ్‌కి నోచుకోక మగ్గుతున్నది. కనిష్ఠంగా 4 నుంచి గరిష్ఠంగా 363 ఎసికెల దాకా వివిధ మిల్లులకు కేటాయింపులు ఇచ్చారు. ఒక్కో ఎసికె పరిమాణం 290 క్వింటాళ్ళు కాగా 3269 ఎసికెలకు ఎన్ని లక్షల క్వింటాళ్ళ ధాన్యం మిల్లింగ్‌కోసం నిలిచిపోయి ఉన్నదో తెలుసుకోవచ్చు. 2023-2024 ఖరీప్ సీజన్‌కి సంబంధించినదిగా చెబుతున్నారు. అంటే 2023-అక్టోబర్ నుంచి మొదలయిన ఖరీప్ సీజన్ సరుకు ఇందులో ఎక్కువగా ఉన్నది. ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే.,మిల్లుల్లో ఎన్ని నెలలుగా ఈ సరుకు ఆవిర్లు కక్కుతున్నదో వివరించడానికే. సివిల్‌సప్లయిస్ వారు ఇచ్చిన వివరాల ప్రకారం ఇంతవరకూ ఈ మిల్లుల వారు తమ జాబ్‌వర్క్‌ని తిరిగి ఎఫ్‌సిఐ కి డెలివరీ ఇవ్వలేదని చాలా స్పష్టంగా చెప్పారు. ఆమాటకొస్తే అసలు గోదాములే ఖాళీలేవుకూడా. ఒకవేళ ఇప్పుడు దాన్యం ఆడినా ఇన్నినెలల నిల్వ తరువాత నాణ్యత మాటేమిటి. పైగా అదే సరుకుని మిల్లర్లు ఇప్పటిదాకా ముట్టుకోకుండా లాట్లు కట్టి ఉంటారా అంటే అదీ అనుమానమే అంటున్నారు. ఎందుకంటే బియ్యం ఆడవద్దని ప్రభుత్వ కేవలం నోటిమాట ద్వారానే చెప్పింది. ఎక్కడా లిఖితపూర్వకంగా లేదు. ఎటుపోయి ఎటు వచ్చినా తాము ఇరుక్కుంటామనే భయంతో ఎలాట్‌మెంట్ సరుకుని మిల్లింగ్ చేసేసినట్లు ఆరోపణలున్నాయి. ఐతే ఈ ఆరోపణల్లోని నిజాలు తేలాలంటే సమ గ్ర విచారణ జరిపితేనే తప్ప, అప్పటిదాకా ఇవి గాసిప్స్‌గానే పరిగణించాలి. ఇది ఒకవేళ నిజమైతే ఇన్నిలక్షల క్వింటాళ్ళ బియ్యాన్ని ఏ మార్కెట్‌కి తరలించారనేది కూడా ఆశ్యర్యకరవిషయం. అంతే కాకుండా అనేకమంది మిల్లర్లు దీన్ని కప్పిపుచ్చుకోడానికి 2024 జనవరిలో నేరుగా రైతులనుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నది. మరి ఏ ప్రాంతంలో ఎంతెంత కొన్నారు ? ఎఎంసికి సెస్ చెల్లించిన ఆనవాళ్ళేమైనా ఉన్నాయా ? "బిబుక్" నిర్వహణకు సివిల్‌సప్లయిస్ వారి ఆమోదం ఉన్నదా ? అనే విషయాలపై కూడా అధ్యయనం జరగాలి. 2023 ఖరీఫ్ ధాన్యాన్ని ఆడకుండా నిజంగా నిల్వపెట్టి ఉంటే (అధికారుల నివేదికల ప్రకారం) నాణ్యత మాటేమిటి అనేది అధికారులే చెప్పాలి. ఒకవేళ ఆ సరుకుని ఆడేసి మార్కెట్‌కి తరలించేసి, దానికి బదులుగా కొత్త సరుకుని సర్దుబాటు చేసి ఉంటే.,దానిపైన కూడా సమగ్ర విచారణ జరగాల్సి ఉంటుంది. ఎందుకంటే ఇది ప్రజల ఆహార భద్రతకు సంబంధించిన అంశం కాబట్టి. రేపటినుంచీ మిల్లుల వారిగా ఈ స్టాకు వివరాలను బయటపెట్టడం జరుగుతుంది. దీనిపై సంబంధిత సివిల్‌సప్లయిస్ అధికారి ఒకరు సత్తుపల్లి ప్రభాతవార్త తో మాట్లాడుతూ.,ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రతీ మిల్లునుంచీ డెలివరీ ఇచ్చేలా చర్యలుంటాయని, ఎక్కడా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఐతే ఇందులో మరో ట్విస్ట్ ఉంది. ఏవైతే 64 మిల్లులకు కేటాయింపులు ఇచ్చారో, వాటి మిల్లింగ్ సామర్ధ్యం ప్రాతిపదికనే కేటాయించారా ఇందులో కూడా సర్దుబాట్లు జరిగాయా అనేది మరో వివాదానికి తెరలేపనున్నట్లు ప్రచారం జరుగుతున్నది.

# రాములోరి కళ్యాణానికి ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు శుక్రవారం హైద్రాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారిని, దేవాదాయ శాఖ కమీషనర్ జీ.హనుమంతరావును కలిసి శ్రీసీతారామచంద్రస్వామి వారికి కళ్యాణమహోత్సవానికి సంబంధించిన ఆహ్వానపత్రికను అందజేశారు. ఏప్రిల్ 17న రాములోరి కళ్యాణం, ఏప్రిల్ 18న శ్రీరామ పట్టాభిషేకం జరగనున్న విషయం విధితమే. ఏడాది ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ ముఖ్యమంత్రులకు, ఇతర మంత్రులకు ఆహ్వానపత్రికలు అందజేసే అవకాశం లేనందున ప్రభుత్వ సీఎస్‌కు, ఇతర అధికారులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రవీంద్రరాజు, ప్రధానార్చకులు రామం, స్థానాచార్యులు, స్థలశాయి తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో వరుస దొంగతనాలు

### భయాందోళనలో గ్రామ ప్రజలు

### తాళంవేసిన ఇళ్ళే దొంగల టార్గెట్

దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,22,

దమ్మపేటలో దొంగతనాలు గత నెల రోజుల నుండి వరుసగా జరుగుతున్నాయి.దొంగతనలతో గ్రామస్తూలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజల ఇళ్లతో పాటు షాపులను టార్గెట్ చేసుకుని మరి చోరిలకు పాల్పడుతున్నారు.వివరలలోకి వెళితే దమ్మపేటప్రదాన రహదారికి అనుకుని



ఉన్న మోడల్ కాలనీ లో నల్ల గట్ల కల్పన తన కూతురుతో కలిసి నివాసం ఉంటున్నారు.గురువారంఉదయం ఇంటికి తాళంవేసి చర్లలోని బంధుల ఇంటికి వేళ్లరని చుట్టుప్రక్కలవారు తెలిపారు.ఇదే అదునుగా



తాళం వెసి ఉన్న ఇంట్లోకి దొంగలు గురువారం అర్ధరాత్రి తాళం పగలగోట్టి ఇంట్లో చోరబడి బీరువా పగలకోట్టి బిరువాలలో ఉన్న వస్తూలను, చీరలను చిందర, వందరగా బయటపడేసి చిన్న బీరువాను ఎత్తు కెళ్ళి దగ్గరలోని పోదలలో పడేసారు.శుక్రవారం ఉదయం అటుగా పోలం పనులకు వెళుతున్న రైతులు ప్రక్కనున్న అపార్ట్ మెంట్ వారికి తెలియ పరచటంతో వారు పోలీస్ వారికి సమాచారం అందిచారు.సమాచారం అందుకున్నా పోలీస్‌లు సంఘటన జరిగినా ఇంట్లో పరిశీలించారు.బాదితురాలు ఇచ్చిన పిర్యదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తూన్నారు.బాదితురాలు నగదు,బంగారం ఏమి పోలేదని ఎస్ఐ తెలిపారు.

గ్రామస్తూలు పోలీస్‌లకు సహకరించండి.ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి

ప్రజలు ఉరేళ్ళే సమయంలో పోలీస్‌లకు సమాచారం ఇవ్వలని,గ్రామంలో ఎవ్వరైనా కోత్తవారు కనిపించినా,అనుమన స్పదంగా కనిపించినా తమకు తెలియ పరచాలన్నారు.అలాగే రాత్రులు యువత మేల్కోని గస్తితిరగాలని ఈ విదంగా పోలీస్ వారి కు సహకరిస్తే దొంగతనల జరగకూండా చర్యలు తీసుకో వచ్చాన్నారు.గత నెలరోజులుగా వరుస



దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు భయందోళన చెందుతున్నారు.ప్రజలు భయపడ వద్దని పోలీసు రాత్రి సమయల్లో పెట్రోలింగ్ పెంచినట్టు తెలిపారు.గతంలో జరిగిన దొంగతనలపై ఎంక్వైరి జరుగుతుందని త్వరలోనే దొంగలను పట్టుకుంటమన్నారు.

# బాలకార్మికులు, బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు

బోనకల్, మార్చి 22, ప్రభాతవార్త

బాల్యవివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వల్ల బాలల హక్కులకు భంగం కలుగుతుందని మండల తహసీల్దార్ పున్నం చందర్ అన్నారు. స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్రై సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన మండల స్థాయి బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పున్నం చందర్ పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం 21 సంవత్సరాల కంటే తక్కువ వయసునస ఉన్న అబ్బాయిలు కాని 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయిలకు వివాహాలు జరిపించడం నిషేధమని తెలిపారు. పిల్లలందరికీ జీవించే, రక్షణ పొందే, అభివృద్ధి చెందే భాగస్వామయ్య హక్కులు ఉన్నాయన్నారు. ఈ హక్కులలో దేనికి కూడా భంగం కలగకుండా పిల్లల యొక్క మనుగడ, అభివృద్ధి వారి యొక్క సామర్థ్యాన్ని వినియోగించుకునేలా అన్ని వ్యవస్థలు పని చేయాలని తెలిపారు మండలంలో ఎక్కడైనా బాల కార్మికులను గుర్తించినా, బాల్య వివాహాలు జరుగుతున్నట్టు తెలిసినా చైల్డ్‌టోల్ ఫ్రీ నెంబర్ 1098 గాని పోలీసు హెల్ప్ లైన్ 100కు కానీ సమాచారం ఇవ్వాలని అన్నారు. పిల్లల హక్కుల కోసం కృషి చేస్తున్న ఎఫర్ట్ సంస్థను



అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మండల నోడల్ ఆఫీసర్ పుల్లయ్య మాట్లాడుతూ విద్య అనేది పిల్లల యొక్క ప్రాథమిక హక్కు అని, విద్య అనేది ఏర్పరచుకుంటే భవిష్యత్‌లో ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్ బంగారు మయం చేసుకునే అవకాశం ఉంటుందని, అలా కాకుండా చిన్న వయస్సులోనే బాల కార్మికులుగా మారినట్లయితే వారి యొక్క జీవితం దుర్భరమవుతుందని అన్నారు. ఇలాంటి బాల కార్మికులను ఎవరైనా పిల్లలు ఉన్నట్లు గ్రహించితే సంబంధిత శాఖల వారికి తెలియజేసినట్లయితే తగు చర్యలు తీసుకుని ఆ పిల్లలు మళ్లీ విద్యను పొందే అవకాశాన్ని కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ స్రవంతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగినట్లయితే ఆ పిల్లలు శారీరకంగా, మానసికంగా గృహ మరియు లైంగిక కార్యకలాపాలతో బలవంతంగా నెట్టి వేయబడతారని, తీనరవమైన అనారోగ్య సమస్యలకు గురవుతారని అంతేకాకుండా బాల వధువులకు జన్మించిన పిల్లల్లో తరుచుగా పుట్టకతో మరణం లేదా తీవ్రమైన శారీరక, మానసిక వైకల్యాలను, ఇతర అనారోగ్య సమస్యలు కలుగుతాయని తెలిపారు. ఇవేకాకుండా బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, సామాజిక, ఆర్థిక అభివృద్ధిని నిలిపేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బాల కార్మికులు బాల్య వివాహాలపై సంస్థ వారు ప్రచురించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిటెండెంట్ నరేందర్, ఎఫర్ట్ ప్రాజెక్టు సిబ్బంది, వివిధ గ్రామాల నుంచి వచ్చిన కమ్యూనిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## కోడి పందెం స్థావరంపై పోలీస్‌ల దాడులు

పెనుబల్లి రూరల్, మార్చి 22, ప్రభాతవార్త

లంకపల్లి గ్రామ శివారు శుక్రవారం కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు వియం. బంజర్ ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో వెళ్ళి దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో 8 మంది పందెం రాయుళ్ళను పట్టుకుని వారి వద్ద నుండి రూ. 4 వేలు నగదు, రెండు కోడి పుంజులు, కోడి కత్తులు, మూడు మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి పంచనామా నిర్వహించి వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## శ్రీ మత్స్యగిరి ఆలయంలో హుండీలు లెక్కింపు

**వలిగొండ ప్రభాతవార్త:** మండలంలోని వెంకటాపురంలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలోని హుండీలను ఈనెల 30వ తేదీన శనివారం హుండీలు లెక్కించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి మోహన్‌బాబు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## గర్భిణీలకు సామూహిక సీమంతాలు





చంద్రుగొండ, మార్చి 22 - ప్రభాతవార్త:

మండలంలోని సామ్యాతండాలో గర్భిణీలకు శుక్రవారం సామూహిక సీమంతాలు చేశారు. ఐసీడీఎస్ చంద్రుగొండ ప్రాజెక్టు పరిధిలోని తండాలో పోషణ పక్వాడలో భాగంగా సీమంతాలతో పాటు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఇందు, సూపర్‌వైజర్ రాణి, టీచర్ సరోజ, జ్యోతి, కుమారి, రమ్య, యశోద పాల్గొన్నారు.

## చంద్రుగొండలో ఇఫ్తార్‌విందు



చంద్రుగొండ, మార్చి 22 - ప్రభాతవార్త:

మండల కేంద్రమైన చంద్రుగొండలోని లక్ష్మీతిరుపతమ్మ చికెన్ సెంటర్ ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఉపవాసాలు (రోజా) ఉంటున్న ముస్లీంలకు ఇఫ్తార్ విందును సోమనపల్లి సైదులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమనపల్లి మదు, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, మజీద్ కమిటీ సదర్ ఎండీ షమీహుస్సేన్,యాకూబ్ ఆలీ, కడియాల పుల్లయ్యలు పాల్గొన్నారు.

## తప్పిన ప్రమాదం... - ఊపిరి పీల్చుకున్న స్థానికులు

చుంచుపల్లి, మార్చి 22 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లి తండా పంచాయతీలో భూక్యా మంగ్యా ఇంటి దగ్గర ఛత్తీస్‌గఢ్ నుంచి వలస కూలీలు నివాసం ఉంటున్నారు. వారు వంట చేసుకుంటుండగా వంట చేసుకునే సమయంలో గ్యాస్‌పైప్ లీకైంది. గ్యాస్ పైప్ లీక్ కావడంతో మంటలు ఒక్కసారిగా చెలరేగాయి. వంట చేసుకునే వారు భయభ్రాంతులకు గురై బయటికి పరిగెత్తడంతో ఏమీ చేయాలో తోచని పరిస్థితి నెలకొంది. 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వడంతో ఎస్సై గడ్డం ప్రవీణ్‌కుమార్ వెంటనే స్పందించారు. హుటాహుటిన వచ్చి ఆ పరిస్థితిని గమనించి ధైర్యం చేసి అప్పటికే 20 నిమిషాలకు పైగా మండుతున్న మంటలను ఒక్కసారిగా ఆర్పి వేయడం జరిగింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు చుట్టుపక్కల ఇళ్ల వారు ఊపిరి పీల్చుకొని ఎస్సైని అభినందించారు. ఇటువంటి సంఘటనలపై యువతకు ఎంతైనా అవగాహన కలిగి ఉండటం ఎంతైనా అవసరం ఉందని ఎస్సై యువతకు తెలిపారు. గ్రామస్తులందరూ ఒక యూనిట్‌గా ఉండి ఎటువంటి సంఘటనలు జరగడం జరిగినపుపడు అధైర్య పడకూడదని, ఈ విధంగా సమస్యను అధిగమించవచ్చని అక్కడ ఉన్న వారందరినీ మోటివేట్ చేయడం జరిగింది.

## పాస్‌పోర్ట్ పాయినది

నేను అనగా యన్నం కోటారెడ్డి తండ్రి, వెంకట్రామిరెడ్డి తల్లాడ మండలం రామనుజవరం నివాసిని వారం రోజుల క్రితం రామనుజవరం నుండి నారాయణపురంలోని రైస్ మిల్లు వద్దకు ద్విచక్రవాహణంపై వస్తుండగా మార్గం మధ్యలో నాపాస్ పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెంబర్ A5069592 దొరికిన యెడల 9989308566 ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు

**యన్నం కోటారెడ్డి, 9989308566**

# ఎండలో తిరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి

**-డా.లక్ష్మీసాహితి, మొరంపల్లి బంజర పీ.హెచ్.సీ వైద్యురాలు**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



మార్చి నెల ముగియకముందే ఎండలు మండిపోతున్నాయి. ఎండ వేడిమి తట్టుకోలేక విలవిలలాడుతున్నారు. రానున్న రెండు నెలల్లో ఎండలు ఇంకా ముదిరే అవకాశం ఉండొచ్చు. ఎండ వేడిమికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డా.లక్ష్మీసాహితి ప్రభాతవార్తతో శుక్రవారం మాట్లాడుతూ .. ఉద్యోగస్తులు, విద్యార్థులు, రోజు పని వేసుకునేవారు తప్పని సరి పరిస్థితుల దృష్ట్యా బయటకు రావాల్సి వస్తే ఎండలు పెరుగుతున్నందున ప్రతి రోజు వెనుంచి 4 లీటర్లు మంచినీరు త్రాగాలని సూచిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఎండలో తిరుగటం వలన చర్మం పొడి భారటం, దద్దుర్లు రావడం, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే ఎండలో తప్పని సరిగా వెళ్ళిల్సి వస్తే కాటర్ దుస్తులు, వదులుగా ఉండేవి. ధరించాలని, మహిళలు స్కార్ఫులు, [illegible] ఉపయోగించుకోవాలని తద్వారా ఎండ వేడిమి నుంచి రక్షణ పొదవచ్చునని పేర్కొన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచినీళ్ళు బాటిల్ వెంట తీసుకెళ్ళాలని సూచిస్తున్నారు. అలాగే కూలిడ్రింగ్స్ తాగడం వలన వేడి పెరుగుతుందని, తాజాపండ్ల రసాలకు ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. కొబ్బరి బొండాలు, పుచ్చకాయలు, సపోటా వండ్లను తీసుకోవాలని వాటి ద్వారా డీహైడ్రేషన్ రాకుండా ఉంటుందని తెలిపారు. వృద్ధులకు ఎండలో ఎక్కువగా పనిచేసే వారికి వడదెబ్బ తగిలితే ముందుగా వారికి నీడలో గాలి ప్రదేశంలో ఉంచాలని ఆమె సూచించారు. ఆ సమయంలో వారిని మంచినీళ్ళు, నిమ్మరసం, మజ్జిగ కాని తాగించాలని తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి తలనొప్పి, వాంతులు, వారోచనాలు, శరీరం వేడిగా ఉంటటం వంటి లక్షణాలు ఉంటాయని వివరించారు. ఎండ ఎక్కువగా చెమట రాకుండా చూసుకోవాలని తద్వారా చర్మ వ్యాధులు రాకుండా అరికట్ట వచ్చునని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల్లో ఎండలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నందున ముఖ్యమైన పనులు ఉంటే తప్ప మిగతా పనులను ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకుటే మంచిదని వెల్లడించారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం సరోజిని వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

సారపాక ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో 2001 -2002వ సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకుని ఉన్నత స్థానంలో ఉన్న బాల్యమిత్రుడు మహంకాళి సంపత్‌కుమార్ ఇటీవల ఊహించని రీతిలో హఠాన్మరణం చెందడంతో ఒక్కసారిగా కంగుతున్న స్నేహితులు తమ చిన్ననాటి మిత్రుడు ఇంత త్వరగా చిన్న వయస్సులోనే మృతిచెందడం పట్ల ఆవేదన చెందారు. మృతిచెందిన అదే నెలలో మృతుడి పుట్టిన రోజు కూడా ఉండడం వల్ల మిత్రుడు పుట్టిన రోజు సందర్భంగా భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో ఉన్నటువంటి సరోజిని వృద్ధాశ్రమం నందు ఉంటున్న 200ల మంది వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సపంత్ కుమార్ కుటుంబసభ్యులను ప్రగతి విద్యానికేతన్ ప్రిన్సిపల్ బ్రహ్మారెడ్డిని ఆహ్వానించి వారిచే సరోజిని వృద్ధుల వృద్ధాశ్రమం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యానికేతన్ ప్రిన్సిపల్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ .. నా దగ్గర చదువుకుంటున్నటువంటి విద్యార్థి సంపత్ అతి చిన్న వయస్సులోనే మృతిచెందడం బాధాకరంగా



ఉందని అన్నారు. నా దగ్గర చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ సంతోషంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారని, ప్రతి విద్యార్థి ఫోన్ చేసి చెబుతుంటే ఎంతో సంతోషంగా ఉండేదని అన్నారు. కానీ బ్యాచ్ నుంచి విషాధకరమైన వార్త వినాలని అనుకోలేదని అన్నారు. 2001 -2002 పూర్వ విద్యార్థులు అయినటువంటి వీరు ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టారని, అదేవిధంగా ప్రతి సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణతలో ఉత్తమ మార్కులు సాధించినటువంటి విద్యార్థులకు బహుమతులు అందజేయడం, పేద విద్యార్థులకు సహాయం చేయడం ఇతర అనేక సేవా కార్యక్రమాలు చేపట్టే వారికి సపోర్టుగా నిలబడుతూ వీరి వంతు సహాయం అందించడం లాంటి కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నారని అన్నారు. అలాంటికి వారిలో ఒక్కటిగా ఉన్న సంపత్‌కుమార్ మరణించాడనే విషయాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని తెలియజేశారు. ఈ బ్యాచ్‌లో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేటందుకు అందరిని ఒకే దాటిపై నడిపేటటువంటి శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. ఇకపై మునుముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని శ్రీనివాస్‌రెడ్డికి తెలియజేస్తూ సంపత్‌కుమార్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ .. చిన్న నాటి నుంచి కలిసి చదువుకున్న మిత్రుడికి ఇంత త్వరగా కోల్పోతామని ఊహించలేదని అన్నారు. మాతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నటువంటి సంపత్ జ్ఞాపకార్థం మేము ఇలా అన్నదానం కార్యక్రమం చేస్తామని కూడా ఊహించలేదని శ్రీనివాస్ అన్నారు. ఇకపై చేసే ప్రతి సేవా కార్యక్రమం మహంకాళి సంపత్ పేరు మీదే సేవా కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అందులో ఉన్న 10వ తరగతి పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో అక్బర్, బాలకృష్ణారెడ్డి, గిరిప్రసాద్, పుణ్యవతి, శైలజ, వహీద్, రాజా, శ్రీనివాస్, వీరాంజనేయులు, పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలు

**-బూర్గంపహాడ్ ఇసుక రీచ్ ప్రారంభం**

**-తహసిల్దార్ ముజాహీద్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

ఇసుక వాహనం ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించనున్నట్లు బూర్గంపహాడ్ మండల తహసిల్దార్ ముజాహీద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుక ఆన్‌లైన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇసుక పాలకీ విధానం వల్ల ఇసుక ఇక నుంచి చౌక ధరకు ఇసుక లభించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఇసుక విక్రయాలు నిర్వహించేందుకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా ఆధునాతన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. ప్రస్తుతం బూర్గంపహాడ్‌లో ఇసుక రీచ్ ద్వారా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు. బూర్గంపహాడ్



గ్రామపంచాయతీ పరిధిలో ఇసుక రీచ్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఆయా రీచ్‌లో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం ఉందన్నారు. నిర్ధేశించిన సమయంలో కాకుండా ఇతర సమయాలలో ఇసుక రవాణా చేసేందుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఇసుక రీచ్ వద్ద ప్రభుత్వం నుంచి ఉద్యోగులను ఉంచనున్నట్లు తెలిపారు. శ్యాంక్ టాక్స్ విధానంలో ఎక్కడి నుంచైనా ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే అవకాశం ఉంటుందని, ఇసుక కావాలని రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తికి, ట్రాక్టర్ యజమానికి ,డ్రైవర్ స్కేల్ మేసేజ్ చేరడంతో పాటు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ జీపీఆర్ఎస్ విధానాన్ని అనుసంధానం చేయడం ద్వారా ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ ఎక్కడ ఉందో స్పష్టంగా తెలుసుకునేందుకు వీలు ఉంటుందని అన్నారు. ఇసుక రవాణాకు సంబంధించి చెల్లింపులు ఆన్‌లైన్ విధానం ద్వారానే జరుగుతాయని, నేరుగా చెల్లింపులు లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో సమ్మయ్య, ఆర్ఐలు ముత్తయ్య, నర్సింహారావు, ఎస్ఆర్వో యోగందర్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.




## మా ఏరియాలో సీసీ కెమెరాలు పెట్టండి

**-ముందుకు వచ్చిన ఇండస్ట్రీరియన్ వ్యాపారులు**

**-రూ.1లక్ష విరాళాలు వసూలు చేసి పోలీసులకు అందజేత**



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఇండస్ట్రీరియల్ వ్యాపారులు వినూత్న ఆలోచనతో పూనుకున్నారు. తమ ఏరియాలో వ్యాపార దుకాణాలు ఉన్న నేపథ్యంలో సీసీ కెమెరాలు అవసరం అని భావించారు. దొంగతనాలు జరిగితే ఎంతో కొంత సీసీ కెమెరాలు ఉపయోగకరంగా ఉంటాయని భావించి వ్యాపారస్తుంలదరూ తలా కొంత నగదును విరాళంగా వేసుకుని రూ.1లక్ష వసూలు చేశారు. వీటిని భద్రాచలం పట్టణ ఎస్సై మధుప్రసాద్‌కు శుక్రవారం అందజేశారు. వీటితో 13 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని మధుప్రసాద్ వ్యాపారస్తులకు తెలియజేశారు. పట్టణంలోని వ్యాపారస్తులు వివిధ కాలనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ తమ ఏరియాల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ సూచించారు. సీసీ కెమెరాల వల్ల ఎంతో ఉపయోగం ఉందని ఆయన వెల్లడించారు. దొంగతనాలను అరికట్టవచ్చుని తెలిపారు. ఒక వేళ దొంగతనాలు జరిగితే దొంగలను పట్టుకోవడానికి ఈ సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అంతేకాకుండా ఆయా ఏరియాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డు వేయడానికి ఇది ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ తమ ఏరియాల పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఎస్సై మధుప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీరియల్ యూనియన్ అధ్యక్షుడు వాతాడి దుర్గారావు, కార్యదర్శి మల్లాడ వెంకటేశ్వరరావు, యూనియన్ సభ్యులుపాల్గొన్నారు.

## తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో సీఆర్‌పీఎఫ్ ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంపు

**చర్ల ప్రభాతవార్త:**

తీవ్రవాద ప్రభావిత పెద్ద దమ్మవరం గ్రామంలో శుక్రవారం సీఆర్పీఎఫ్ 151వ, 204వ కోబ్రా బెటాలియన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 151వ బెటాలియన్ కమాండెంట్ ప్రద్యుమాన్ కుమార్, నితిన్ షిండే(సెకండ్ కమాండింగ్ ఆఫీసర్) -151, వినయ్ కుమార్ సింగ్(సెకండ్ కమాండింగ్ ఆఫీసర్) -204 కోబ్రా ఆధ్వర్యంలో నిర్వహించారు. మహేష్ చంద్రమీనా(అసిస్టెంట్ కమాండెంట్), మనీస్ మిశ్రా(అసిస్టెంట్ కమాండెంట్), మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరుణన మాలిక్, డాక్టర్ దుష్యత్ మిహిర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్య శిబిరం కింద ధర్మవరం, జరపల్లి, పటేల్‌పర, సర్పంచ్‌పర గ్రామాలకు చెందిన గ్రామస్తులకు వ్యాధుల నివారణ, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. దీంతో పాటు వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, జలుబు, దగ్గు, జ్వరం, అధిక రక్తపోటు, శరీర నొప్పులు, కీళ్ల నొప్పులు, పాత గాయాలు, పుండ్లు గొంతు, మలేరియా మొదలైనవి వంటి సాధారణ వ్యాధులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. 151 బెటాలియన్‌కు తమ కృతజ్ఞతలు తెలిపారు. సెంట్రల్ రిజర్వ్ ఫోర్స్‌ను కూడా ప్రశంసించారు.

## రెండు ట్రాక్టర్లు పట్టివేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని చిన్న నల్లబల్లి గ్రామ శివారులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను దుమ్ముగూడెం పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. దుమ్ముగూడెం హెడ్ కానిస్టేబుల్ రాజేంద్ర కుమార్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా చర్ల వైపు నుండి లక్ష్మీనగరం వైపు రెండు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తుండగా వారిని ఆపి విచారించారు. ఇసుకను తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్‌లను దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని విచారించగా చర్ల మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన పాయం వెంకటేశ్వర్లు, పూనెం నానిబాబుగా గుర్తించారు. దీంతో దుమ్ముగూడెం ఎస్ఐ కేశవరావు ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎఫర్ట్ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన



*బోనకల్, మార్చి 22, ప్రభాతవార్త*

ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రాయన్నపేట, చొప్పకట్ల పాలెం, చిన్నబీరవల్లి, లక్ష్మీపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో ప్రజలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యపై కళాజాతా బృందంతో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కళాబృందం వారు పాటలు, నాటికల ద్వారా గర్భిణులకు, బాలింతలకు ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు గ్రామస్తులకు అంగన్‌వాడీ సెంటర్ల ఉపయోగాలు, వాటిలో అందుతున్న సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫర్ట్ సంస్థ సిబ్బంది మాట్లాడుతూ బోనకల్ మండలంలోని ఐదు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు సన్ టీవీ మరియు చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో మండలంలోని ఐదు గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీల్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. అమ్మఒడి లాంటి బడి మన అంగన్‌వాడీ అంటూ అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే సేవల గురించి కళాజాత బృందం చేత ఈ ఐదు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్టును తనిఖీ చేసిన ఆర్డీఓ



*బోనకల్, మార్చి 22, ప్రభాతవార్త*

అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టును ఆర్డీఓ శుక్రవారం తనిఖీ చేశారు. చెక్‌పోస్టు



వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధాన రహదారిపై బారికేడులు ఉపయోగించి వాహనాల తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి వాటి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. 50వేల రూపాయలకు మించి నగదు దొరికితే తగిన రశీదులు చూపించాలన్నారు. డబ్బు, మద్యం ఎక్కువ మొత్తంలో బంగారు తదితర విలువైన వస్తువులు, రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పున్నం చందర్, ఆర్ఐ గుగులోత్ లక్ష్మణ్, మిషన్ భగీరథ ఏఈఈ యర్రా శ్రీనివసరావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర చారి, పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై సూచనలు

*బోనకల్, మార్చి 22, ప్రభాతవార్త*



స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని సెక్టరోల్ ఆఫీసర్లచే ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జి.గణేష్ మాట్లాడుతూ ఎన్నికల ఏర్పాట్లు, పోలింగ్ బూత్‌ల్లో ఉండాల్సిన సౌకర్యాలు, ఓటర్లకు అవగాహన, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన సందర్భాలపై ఫిర్యాదు చేయుటకు సి విజిల్ ఆన్‌లైన్ మొబైల్ యాప్‌లో ఏ విధంగా చేయడంపై చైతన్యపరిచారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు కొత్త ఓటర్లను అర్హులైన వారిని ఓటరుగా నమోదుకు ఆన్‌లైన్‌లో ఏ విధంగా చేయాలో సూచనలు ఇచ్చారు.

## ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని యువకుడి మృతి

*మధిరరూరల్, మార్చి 22, ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తూ రైలు నుంచి జారి పడి యువకుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం మధిర రైల్వేస్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. గుర్తుతెలియని రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని యువకుడు(20) మృతిచెందాడు. మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించలేదు. యువకుడి శవాన్ని గుర్తించుకొరకు ఖమ్మం అన్నం సేవపౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సహాయంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపర్చటం జరిగిందని జీఆర్‌పీ అవుట్‌పోస్టు ఇన్‌చార్జ్ ఎస్.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మృతుడిని గుర్తిస్తే 8712658589, 8712658607లలో సంప్రదించాలని సూచించారు.

## నూతన విద్యావిధానంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకం



*మధిరరూరల్, మార్చి 22, ప్రభాతవార్త:*

నూతన విద్యావిధానంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారనుందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్‌రావు విమర్శించారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో శుక్రవారం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటితరం విద్యార్థులకు ఉపయోగపడాల్సిన కొత్త విధానాలను అమలుచేయాల్సిందిపోయి నూతన విద్యావిధానం పేరుతో అనాగరిక చర్యలను తెరపైకి తెస్తున్న కేంద్ర విద్యావిధానాన్ని ఖండిస్తున్నామన్నారు. నూతన విద్యావిధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కొనసాగుతున్న విధానానికి స్వస్తి పలికి అంతకంటే అనాగరిక విధానాన్ని విద్యార్థులకు బోధించే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ కుట్రపూరితంగా నూతన విద్యావిధానం తీసుకొచ్చిందని, దీని ద్వారా విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని, నూతన విద్యావిధానానికి వ్యతిరేకం గా విద్యార్థులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనపర్తి వీరేందర్, అభిషేక్, కల్యాణ్, కిరణ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ.50వేల బీమా చెక్కు అందజేత



*ఎర్రుపాలెం, మార్చి 22, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అయ్యవారిగూడెం సహకార సంఘ సభ్యుడైన నర్సింహాపురం గ్రామానికి చెందిన గంతాల శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శ్రీనివాసరావుకు అయ్యవారిగూడెం సహకార సంఘంలో సభ్యత్వం ఉండటంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50 వేల బీమా చెక్కును శుక్రవారం శ్రీనివాసరావు భార్య వెంకట్రావమ్మకు సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మగినం వీరభద్రరావు, అసిస్టెంట్ మేనేజర్ నాగలక్ష్మి, భానుప్రియా, సూపర్‌వైజర్ మహేష్, డైరెక్టర్ యరమల శ్రీనివాసరెడ్డి, సొసైటీ సీఈవో మోహన్‌రావు, మురళీ, రమణారెడ్డి పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



*మధిరరూరల్, మార్చి 22, ప్రభాతవార్త:*

మధిర పట్టణంలో గత కొంతకాలంగా జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పట్టణ ఎస్ఐ సంధ్య సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేదానిలో భాగంగా శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార ఆటోను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో బంగారు వస్తువులు, నగదును తమ వెంట తీసుకువెళ్లడంతోపాటు పోలీసువారికి సమాచారం అందించాలన్నారు. మీ ప్రాంతంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలన్నారు. అలాగే మైనర్‌లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేయటం జరుగుతుందని హెచ్చరించారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



*మధిరరూరల్, మార్చి 22, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మధిర ఐసీడీఎస్ సీడీపీవో శారదా శాంతి, ఎంపీడీవో వెంకటేశ్వరరావు అన్నారు. పోషణ పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని సిరిపురం రైతువేదికలో సూపర్‌వైజర్ జక్కుల నాగసత్యవతి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాస కార్య్రక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వలన రక్తహీనత సమస్యలు దరిచేరవన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతుడిగా జన్మిస్తాడన్నారు. గర్భిణీగా గుర్తించిన వెంటనే అంగన్‌వాడీ కేంద్రంలో తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు స్వయంగా తయారుచేసిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రదర్శించి తయారుచేసుకునే విధానాలను గర్భిణీలు, బాలింతలకు అర్థమయ్యేవిధంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో కృష్ణశ్రీ, హెల్‌నత సూపర్‌వైజర్ భాస్కర్‌రావు, సూపర్‌వైజర్‌లు శశి, షర్మిలాదేవి, మాలతీ, బీజాన్‌బీ, జ్యోతి, సుజాత, అన్నపూర్ణమ్మ, సరిత, టి.సరిత, సుజాత, ఏఎన్ఎం సుజాత, ఝాన్సీ, ఆశవర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కూలర్లు వితరణ



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 22 - (ప్రభాతవార్త): కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో గ్రంథాలయం సంస్థకు ఎయిర్‌కూలర్‌ను వితరణగా అందజేశారు. దోసపాటి రాము, ఉష దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఎస్‌కేటీ వారి సౌజన్యంతో ఈ వితరణ జరిగింది. జూలూరి ఆనంద్ మాట్లాడుతూ... ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ సేవలను మరింత విస్తరించి పలువురికి వితరణ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు వరలక్ష్మీదేవి, మణిమ్మదుల, గునిపాటి సుధాకర్, దారా రమేష్, కొదుమూరి సురేష్, మేడ గణేష్, కొయ్యడ నగేష్, కొదుమూరు సత్యనారాయణ, నరేంద్ర, రుషికుమార్‌లు పాల్గొన్నారు.

## చంద్రుగొండ పీహెచ్‌సీని సందర్శించిన ఎన్‌సీడీ పీవో





చంద్రుగొండ, మార్చి 22 - (ప్రభాతవార్త): మండల కేంద్రమైన చంద్రుగొండ పీహెచ్‌సీని ఎన్‌సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధువర్ధన్ శుక్రవారం సందర్శించారు. బీపీ (రక్తపోటు)ను పరిశీలించడం, బ్లడ్ గ్లూకోజ్ (మధుమేహం)ను పరీక్షించడం గురించి ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. పీహెచ్‌సీ పరిధిలో ఉన్న ఎన్‌సీడీ రికార్డులను, టీహబ్ పనితీరు, ఎన్‌సీడీ పోర్టల్, ఫాలో అప్ స్క్రీనింగ్, అన్ని ఎన్‌సీడీ రికార్డులను తనిఖీ చేశారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు సకాలంలో మందులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూజ, డాక్టర్ వెంకట్ ప్రకాష్, డబ్ల్యూహెచ్‌వో శ్రీకాంత్, హెల్త్ సూపర్‌వైజర్‌ఇమాం, ఎల్‌టీ కిరణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

### ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి: బాధితులు

చుంచుపల్లి, మార్చి 22 - (ప్రభాతవార్త): ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న ఆకతాయిల చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాబూక్యాంప్‌కు చెందిన గోపికృష్ణ, నూరి దంపతులు కోరుతున్నారు. బాబూక్యాంప్ నెహ్రూ బొమ్మ పక్కనే నివాసం ఉండే ఈ దంపతులు బయటకు వెళ్తుండే యువకుడిపై లేజర్‌లైట్‌లు వేస్తూ



అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న మైనర్ యువకుడిపై చర్యలు తీసుకోవాలని, ఆ యువకుడికి మద్దతుగా వచ్చి తన భర్తతో గొడవపడిన వారిపై చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు నూరి తెలిపారు. సాయంత్రం తన వద్దకు ట్యూషన్‌కు వచ్చే ఆడపిల్లల పట్ల వికృత చేష్టలకు పాల్పడుతున్నారని, దీంతో తాను ట్యూషన్ చెప్పడం కూడా ఆపేశానని, తాను చదువు చెప్పే స్కూల్‌లో చదివే స్టూడెంట్ ఇలా ప్రవర్తించడం తనకు మరింత బాధ పెడుతున్నట్లు బాధితురాలు నూరి తెలిపారు.

### జీవితాంతం నిర్బంధాన్ని ఎదుర్కొన్న కమ్యూనిస్టు గోపాలన్

కొత్తగూడెం, మార్చి 22 - (ప్రభాతవార్త): జీవితాంతం నిర్బంధాన్ని ఎదుర్కొన్న గొప్ప కమ్యూనిస్టు యోధుడు ఏకే గోపాలన్ అని సీపీఎం సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యలు అన్నారు. సీపీఎం వ్యవస్థాపకుల్లో ఒకరు మొట్టమొదటి పొలిట్ బ్యూరో సభ్యుడు ఏకే గోపాలన్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ ఉద్యమంలో కాంగ్రెస్‌పార్టీలో చేరి సోషలిస్టు కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకుడిగా జాతీయ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, కేరళ రాష్ట్రం నుంచి ఎంపీగా గెలిచి చట్టాలు చేయడంలో వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రజారంజక పాలన అందించడంలో ఏకేజీ ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జ్యోతి, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, దొడ్డా రవిలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ జెండా ఎగురవేస్తాం

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం, మార్చి 22 - (ప్రభాతవార్త): మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్‌లో బహుజన సమాజ్‌పార్టీ (బీఎస్పీ) జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో మూడు జనరల్ అసెంబ్లీ స్థానాల్లో అగ్రవర్ణాల వారే గెలుపొందారని, అన్ని పార్టీలు అగ్రవర్ణాల వారికే టిక్కెట్లు కేటాయిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో భర్తత రాజకీయాల్లో ఉంటే భార్యకు, అన్న మంత్రిగా ఉంటే తమ్ముడికి టిక్కెట్, తండ్రి మంత్రిగా ఉంటే తనయుడికి టిక్కెట్ కోసం ప్రయత్నాలను బహుజన సమాజం గమనించాలన్నారు. ఈ సమావేశంలో నాగుల రవికుమార్, వంగా రవిశంకర్, కొండ విజయ్, భాస్కర్, నన్ను పాల్గొన్నారు.

### బార్ ఉపాధ్యక్షుడిగా తోట మల్లేశ్వరరావు ఏకగ్రీవం

కొత్తగూడెం లీగల్, మార్చి 22 - (ప్రభాతవార్త): కొత్తగూడెం బార్ 2024-25



సంవత్సరానికి ఎన్నికలకు గాను జరిగిన నామినేషన్ల ఉప సంహరణ అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు ఏకగ్రీవం ఎన్నికయ్యారు. సీఆర్‌రెడ్డి కాలేజీలో విద్యను అభ్యసించారు. 1995లో తన గురువు సీనియర్ న్యాయవాది జీవి ప్రసాద్ వద్ద జూనియర్ న్యాయవాదుల ప్రాక్టీస్ ప్రారంభించారు. 29 సంవత్సరాలుగా సుధీర్ఘ అనుభవంతో పలుమార్లు బార్ ఉపాధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా, అలాగే ఐఎఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా బాధ్యతలో ఉన్నారు. నేడు మరలా 2024-25కి ఉపాధ్యక్షుడిగా ఎనుసుకోవడం పట్ల పలువురు సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, ఐఏఎల్ జిల్లా బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. నేడు జరిగి నామినేషన్ల ఉపసంహరణల్లో భాగంగా తమ సమీప ప్రత్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడంతో ఉపాధ్యక్షులుగా తోట మల్లేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్‌గా కరుణాకర్, క్రీడలు సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా దూదిపాల రవికుమార్, లైబ్రేరియన్ సెక్రటరీగా గణేష్‌బాబు ప్రకటించారు. ఈ నెల 28న జరిగే బార్ ఎన్నికల్లో నామినేషన్ల ఉప సంహరణ అనంతరం లక్కినేని సత్యనారాయణ, అనుబ్రోలు రాంప్రసాదరావు, ఎన్‌వీ రాజేష్, శ్రీమన్నారాయణరెడ్డి అధ్యక్షులుగాను, ప్రధాన కార్యదర్శులుగా ఎంఎస్‌ఆర్ రవిచంద్ర, టి.శ్రీనివాసరావులు, మహిళా ప్రతినిధులుగా ప్రతిభ, ఎండీ షహనాజ్ పర్వీన్‌లో పోటీలు నిలిచారు.

## మంత్రి పొంగులేటికి సన్మానం



కొత్తగూడెం, మార్చి 22 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఐఎన్‌టీయూసీ ఏరియాల ప్రెసిడెంట్‌లుగా మర్యాద పూర్వకంగా కలిశారు. యూనియన్‌ను బలోపేతం చేయాలని, ఉద్యోగులకు కావాల్సిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఈకార్యక్రమంలో ఆళ్ల మురళి, ఎండీ రజాక్, కృష్ణంరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ



కొత్తగూడెం, మార్చి 22 - (ప్రభాతవార్త): మున్సిపాలిటీ పరిధిలోని పాతకొత్తగూడెం-2 అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణపక్వాడ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భిణీలకు సీమంతం, పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సూపర్‌వైజర్ రమాదేవి పాల్గొని నిర్వహించారు. గర్భిణీలు తీసుకునే పౌష్టికాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు, అంగన్‌వాడీ టీచర్లు వెంకటరమణ ఈ కార్యక్రమాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మణి, వెంకటరమణ, నందిని, రజిత, పద్మ, సరితరాణి, వెంకటలక్ష్మీ, వనితారాణి తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి విద్యార్థులు విద్యతో పాటు యోగా విద్యలోను మేటి



లక్ష్మీదేవిపల్లి, మార్చి 22 - (ప్రభాతవార్త): స్థానిక లక్ష్మీదేవిపల్లిలో ఉన్న త్రివేణి పాఠశాల విద్యార్థులు బెంగుళూరు రాజాజీనగర్ కేంద్రంగా ఆన్‌లైన్ వేదికగా శివజ్యోతి యోగా కేంద్రం ఆధ్వర్యంలో 13వ యోగోత్సవ్‌ను నిర్వహించారు. ఈ ఏడాది జనవరి 26,27,28 తేదీల్లో జరిగే యోగా పోటీల్లో త్రివేణి విద్యార్థులు పాల్గొనగా వాటి ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి బహుమతులు కైవసం చేసుకున్నారు.వీరిని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్, సీఆర్‌వో కొట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్‌సింగ్, వవీ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోగా పన్నులు చెల్లించి రాయితీని పొందండి

కొత్తగూడెం, మార్చి 22 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు ఉన్నత పాత బకాయి పన్ను బకాయిలు ఉన్న గృహ, వాణిజ్య యజమానులకు వడ్డీలో 90 శాతం రాయితీని కల్పించడం జరిగిందని, ఈ నెలాఖరులోగా చెల్లించి రాయితీని పొందాలని కమిషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు. ఈ నెల 31వ తేదీలోగా పాత బకాయిలు చెల్లించాలని, కేవలం 9 రోజులు గడువు మాత్రమే ఉన్నందున సకాలంలో చెల్లించి రాయితీని పొందాలని తెలిపారు.

# జెన్కోలో కారుణ్య నియామకాలు పునరుద్ధరించడం పట్ల హర్షం

*- సంబురాలుజరుపుకున్న హెచ్142 నాయకులు*





**పాల్వంచ, మార్చి 22 - ప్రభాతవార్త:**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 142) కేటీపీఎస్ ఏ కాలనీలోని యూనియన్ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పవర్ జనరేషన్ కారొనపరేషన్‌లో కూడా రెండవసారి కార్మిక కుటుంబాల్లో ఒకరికి కారుణ్య నియామకాలను చేపట్టాలని జెన్కో సీఎండీ రిజ్వీ సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు. జీవోనంబర్ 6ను 2020 నుంచి అమలు చేసేలా అప్పటి జెన్కో యాజమాన్యం ఉత్తర్వులు ఇచ్చి రెండోసారి కార్మిక కుటుంబాల్లో కారుణ్య నియామకాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారని, ఇది ఒక జెన్కో కంపెనీలోనే అమలు చేసేలా ఉత్తర్వులను ఇచ్చారని అన్నారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 142 ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఖాజా మొయినుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావులు అనేకసార్లు అప్పటి విద్యుత్ యాజమాన్యంకు జీవో నంబర్ 6ను రద్దు చేస్తూ జెన్కోలో రెండవసారి కారుణ్య నియామకాలు చేపట్టాలని విన్నవించినా ఫలితం లేకపోయిందని అన్నారు. ఈ క్రమంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలోని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కలిసి వినతి పత్రం ఇచ్చి జెన్కోలో కూడా కారుణ్య నియామకాలను కార్మిక కుటుంబాల్లో రెండవసారి కూడా ఇచ్చేలా చూడాలని జెన్కో సీఎండీకి లేఖ రాసి జీవో 6ను రద్దు చేసి కారుణ్య నియామకాలను పునరుద్ధరించి అమలు చేసేలా చూడాలని జెన్కో యాజమాన్యంకు ఆదేశాలిస్తూ అన్ని విద్యుత్ కంపెనీల్లో అమలు చేసినా విధంగానే జెన్కోలో కూడా కారుణ్య నియామకాలను చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. జెన్కోలో కారుణ్య నియామకాలు తిరిగి అమలు చేయడానికి కృషి చేసిన మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు, జెన్కో సీఎండీ రిజ్వీకి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ ఖాజామొయినుద్దీన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రామారావులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.శ్రీనివాసాచారీ, సత్యరాజ్ స్టీవెన్, వెంపటి వెంకటేశ్వర్లు, ఎం.శివరాం, ఎస్కే సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల



**పాల్వంచ, మార్చి 22 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల్లో శుక్రవారం జరిగిన పలు శుభకార్యక్రమాల్లోడీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ ఆకుల సుధాకర్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. పాల్వంచ కేటీపీఎస్ అకౌంట్స్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ నూతన గృహ ప్రవేశ పూజల్లో కొత్వాల పాలొనగని అభినందనలు తెలిపారు.జ్యోతినగర్ నివాసిఆళ్ల నర్సింహారావు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించారు. పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీ నివాసివెంకటేశ్వర్లుకుమార్తెవివాహవేడుకల్లోవధూవరులను ఆశీర్వదించారు.

# బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా శ్రీనివాస్

**ఆలేరు ప్రభాతవార్త:**

కొలనుపాక గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా భోగ శ్రీనివాస్‌ను నియమిస్తూ శుక్రవారం భువనగిరి బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, కార్యదర్శి మహేందర్ నియామక పత్రాన్ని అందజేశారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**ములకలపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :**



త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషిచేయాలని, ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే నాలుగు పథకాలను అమలుచేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడేందుకు సీఎంతో పాటు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఉన్నారన్నారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే జారెతోనే అది సాధ్యమవుతుందని అన్నారు. పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనా విజయం కోసం ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేసి గెలిపించాలన్నారు.

# రేపు గుడిపాడు శ్రీమోక్ష వెంకటేశ్వరస్వామివారి కల్యాణం

**పాల్వంచ అర్బన్, మార్చి 22 - ప్రభాతవార్త:**




పాల్వంచ మండలం గుడిపాడు గ్రామంలో శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం కల్యాణం నిర్వహిస్తున్నామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆరెం ప్రశాంత్ అన్నారు. అతి పురాతనమైన కాకతీయుల కాలం నాటి గుడి గత పది సంవత్సరాల నుంచి కల్యాణం చేస్తున్నామని, ఈ కల్యాణానికి, ఆలయ అభివృద్ధికి ముందుగా సహకరించిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం ఆలయ పునర్నిర్మాణానికి శ్యామల గోపాల్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్ఎస్ఆర్ దంపతులు దేవాదాయశాఖ సహకారంతో స్వామివారికి కోటి రూపాయల విరాళం ప్రకటించారు. ఆలయ అభివృదినద నిరత్మాణ పనులు శరవేగంగా 70 శాతం పనులు పూర్తి అయిందని, త్వరలో నిర్మాణ పనులు చేపట్టి ఆగస్టు నాటికి పూర్తి చేయించి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఏర్పాటుతో గుడిపాడు గుడి నూతన నిర్మాణంతో ఆ చుట్టుపక్కల ఉన్నటువంటి ఆదివాసీ గ్రామాలు స్వామివారి ఆశీస్సులతోఅభివృద్ధి చెందాలని తెలిపారు.

# జీవో 6 రద్దు పట్ల హర్షం

**పాల్వంచ అర్బన్, మార్చి 22 - ప్రభాతవార్త:**

గతంలో కార్మికులకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవో 6ను రద్దు పరుస్తూ ఇచ్చిన ఆదేశాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గౌరవ విద్యుత్ సంస్థల సీఎండీ ఎస్ఏఎం రిజ్వికి తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్ కృతజ్ఞతలు తెలిపారు. కారుణ్య నియామక ఉద్యోగ కల్పనలో రెండో తరం రద్దు పరుస్తూ గతంలో ఇచ్చిన జీవో 6ను రద్దు చేయాలని గత యాజమాన్యానికి అనేక సార్లు కోరినా పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత మొదటి డిమాండ్ ఇది చేర్చుతూ ప్రస్తుతం మేనేజ్‌మెంట్ కోరి ఉన్నట్లు తెలిపారు. ఈ జీవో రద్దు పట్ల కార్మికులు ధైర్యంతో ఆనందంగా ఉన్నట్లు తెలిపారు.

# ఘనంగా పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

**పాల్వంచ రూరల్, మార్చి 22 - ప్రభాతవార్త:**



మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం అర్చకులు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు అమ్మవారి జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచహారతులు, నివేదన, నిరాజన మంత్రపుష్పం తదితర పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఈవో సుదర్శన్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చండ్రుగొండ**

# మొగరాలగుప్పలో పోషణ పక్వాడ



**ములకలపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మూకమామిడి పంచాయతీ మొగరాలగుప్ప అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించి గర్భవతులకు బాలింతలకు పిల్ల తల్లులకు చిరుధాన్యాల పౌష్టికాహారం, ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి అవగాహ కల్పించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సామ్రాజ్యం మాట్లాడుతూ పౌష్టికాహారం, చిరుధాన్యాల ఆహారం తీసుకోవాలని, ఆహారం, ఆరోగ్యంపై ప్రతి మహిళ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, వసంత, విజయ, ఆదిలక్ష్మి, రాధ, ఆశావర్కర్లు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

# రజక సహకార సంఘాలు ప్రతిగ్రామంలో ఏర్పాటు చేయాలి



**ములకలపల్లి, మార్చి 22 ప్రభాతవార్త :**

రజక సహకార సంఘాలను ప్రతిగ్రామంలో నెలకొల్పాలని జిల్లా సదస్సులో తీర్మానం చేయడం జరిగిందని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జగన్నాథపురంలో గుడిపల్లి నాగమణి, వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 10లోల మందికి పైగా రజకవృత్తిదారులు ఆధారపడి జీవిస్తున్నారని, వీరంతా ఆర్థిక, రాజకీయ, సామాజికంగా వెనుకబడి ఉన్నారని, కొత్తగా ఏర్పడిన రేవంత్ ప్రభుత్వం రజకులను ఆదుకోవాలని కోరారు. రజక ఫెడరేషన్ ఏర్పడి 40 ఏళ్లు దాటిందని, రజక సహకార సంఘాలు 4వేల వరకు ఉన్నాయని, వాటితో పాటు కొత్తగా గ్రామాల్లో, పట్టణాల్లో ఏర్పాటు సొసైటీలు ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు ఉపాధి నిమిత్తం ప్రతిఒక్కరికీ 10లక్షలు ఆర్థికసాయం ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టుకోవాలని, దోబీఘాట్లకు రూ.10కోట్లతో అభివృద్ధి చేయాలని కోరారు. ఇళ్లు, ఇళ్లస్థలాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, రజకులకు వాటిని వెంటనే అందజేయాలన్నారు. ఈ సదస్సులో గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి, రమణ, స్వాతి, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, నిమ్మల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విరాళ సేకరణ ప్రారంభం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

కూరెళ్ల దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుండా బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం విరాళ సేకరణ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. గ్రామ నివాసి సాయి వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్ వ్యవస్థాపకులు ఇరుకుల శ్రీనివాస్ లావణ్య గుప్త దంపతులు, కుమారుడు నిఖిల్ సాయి రూ.3,16,000 విరాళం ప్రకటించడం జరిగింది.

# సమాచార హక్కు చట్టంపై అధికారులు, ఉద్యోగులకు రెండు రోజుల శిక్షణ

కొత్తగూడెం, మార్చి 22 – ప్రభాతవార్త: సమాచారహక్కు చట్టం ఆర్‌టీఐ యాక్టు 2005 గురించి అవగాహన కల్పించడం కోసం కొత్తగూడెం రీజియన్‌లో కార్పోరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల ప్రజా సమాచార అధికారులకు, అదనపు ప్రజా సమాచార అధికారులకు, సంబంధిత అధికారులకు, సిబ్బందికి శుక్రవారం కొత్తగూడెం ఇల్లెందు క్లబ్‌లో హెచ్‌ఆర్‌డీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో హిందుస్తాన్ అకాడమీ ఆఫ్ లా విశాఖపట్నం ప్రొఫెసర్ పార్వతీశంచే రెండు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులను జీఎం పర్సనల్ బసవయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం పర్సనల్ బసవయ్య మాట్లాడుతూ... సామాన్యుడు తనకు కావాల్సిన సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల సమాచారం రాబట్టడం



కోసం భారత ప్రభుత్వం 2005లో సమాచార హక్కు చట్టం భారతదేశమంతటా అమలులోకి తీసుకొచ్చిందని అన్నారు. అలాంటి సమాచారం హక్కు చట్టంపై సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అవగాహన పెంపొందించేందుకు హిందుస్తాన్ అకాడమీ ఆఫ్ లా, విశాఖపట్నం ప్రొఫెసర్ పార్వతీశం వారిచే నిర్వహించే రెండు రోజుల శిక్షణా తరగతులలో సమాచార హక్కు చట్టం గురించి వివరించే అన్ని అంశాలపై మంచి అవగాహన పెంపొందించుకొని సింగరేణి సంస్థకి సమాచార హక్కు చట్టం ద్వారా పౌరులు ధరఖాస్తు చేసుకున్న విషయాలను ఆర్‌టీఐ చట్టాలకు లోబడి నిర్ణీత గడువులోగా సమాధానాలు ఏ విధంగా ఇవ్వాలో రెండు రోజుల శిక్షణలో వివరించడం జరుగుతుందని అన్నారు. అనంతరం పార్వతీశం, రాజేశ్వరి ఈ శిక్షణ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ఆర్‌టీఐ యాక్టు 2005కు సంబంధించిన అన్ని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేస్ స్టడీస్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్యతో పాటు జీఎం హెచ్ ఆర్‌డీ కృష్ణయ్య, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, కొత్తగూడెం రీజియన్ ప్రజా సమాచార అధికారులు, అదనపు ప్రజా సమా చార అధికారులు, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, హెచ్‌ఆర్‌డీ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్‌సభ ఎన్నికలపై జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 22 – ప్రభాతవార్త: లోక్‌సభ ఎన్నికలు 2024కు సంబంధించిన ఎన్నికల కోడ్ అమలు అయినందున జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జిల్లా సహకార అధికారి కన్వీనర్గా, ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్‌డీఏ, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి మెంబర్లుగా ఉన్నారని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సరైన పత్రా లు, ఆధారాలు లేకుండా రూ.50 వేలు కన్నా ఎక్కు వ నగదును, అదే విధంగా రూ.10 వేలు కన్నా ఎక్కువ విలువ చేసే వస్తు సామాగ్రిని తీసుకొని ప్రయాణిం చవద్దని అన్నారు. ఒకవేళ అలా పెరిగితే అట్టి నగదును ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, పోలీస్ వారు ఎన్నికల నిబంధనల మేరకు సీజ్ చేస్తారని, ఆ సీజ్ చేయబడిన నగదు విడుదల కోసం సరైన పత్రాలు, ఆధారాలతో జిల్లా సేహకార అధికారి కార్యాల యం లో ధరఖాస్తు చేసు కోవాలన్నారు. వారు పరిశీలన జరిపి ఆ నగదు ఎన్నికలకు సంబంధం చిన నగదు కాదని నిర్ధారించిన తర్వాత విడుదల చేస్తారని అ న్నారు. ఈ విషయమై ఏవేని ఫిర్యా దులు ఉంటే 91001 15679 నంబర్‌కు సంప్రదించాలని అన్నారు.

## నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

### - ఫ్లాగ్‌మార్చ్‌ను ప్రారంభించిన ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్ సింగ్

కొత్తగూడెం క్రైం, మార్చి 22 – ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలంతా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. ఇందులో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ వరకు కొత్తగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పారా మిలటరీ బలగాలతో కలిసి పట్టణంలోని లక్ష్మీదేవిపల్లి, సూపర్‌బజార్, బస్టాండ్ మీదుగా పోస్టాఫీస్ సెంటర్ వరకు ఈ ఫ్లాగ్‌మార్చ్ సాగింది. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌సింగ్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమార్, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ట్రైనీ ఐపీఎస్ మాట్లాడుతూ... ఎలక్షన్ కమీషన్ సూచించిన గైడ్‌లైన్స్ ప్రకారం పోలీస్ అధికారులు, సిబ్బంది



ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా వ్యవహరిసానతరని తెలియజేశారు. ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రజలకు భరోసా కల్పించడంలో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ మాట్లాడుతూ... రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్‌అమలులో ఉన్నందున ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించినా, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అక్రమ మద్యం, నగదు రవాణాకు సంబంధించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

# దేశ భవిష్యత్తుకు యువత మార్గదర్శకులు కావాలి

### శ్రీచైతన్య విద్యాసంస్థల కృషి అమోఘం
### కలర్స్‌ఆఫ్ సెలబ్రేషన్స్‌ఉత్సవంలో ఎమ్మెల్యే కూనంనేని

ఖమ్మం విద్యావిభాగం, మార్చి22,ప్రభాతవార్త:- స్థానిక పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో శ్రీ చైతన్య 2024లో రెండవ రోజు కళాశాల కలర్స్ ఆఫ్ సెలబ్రేషన్స్ పేరుతో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాషన్‌షో, డాన్స్,మెహంది,షార్ట్ ఫిలింట్రెజర్ హంట్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యార్థులతో పాటు వివిధ కళాశాలలకు చెందిన సుమారు 300 మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు. డాన్స్ పాటలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ప్రముఖ సింగర్ రామ్ మిర్యాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శ్రీ చైతన్యోత్సవ్ పేరుతో ఫెస్ట్‌ను విద్యార్థులు, అధ్యాపకులు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ప్రతిభా పాట వల్ల



ప్రదర్శించవచ్చు అని అన్నారు.ఈ ప్రదర్శన వివిధ పోటీల వల్ల సమాజంలో జరిగే ఎటువంటి పరిస్థితులైన తట్టుకొని ఉత్తమ పౌరులుగా నిలబడవచ్చని సామాజిక మాధ్యమాలలో మంచిని గ్రహించి చెడును వదిలేయాలని యువతి, యువకులు దేశ భవిష్యత్తుకు మార్గనిర్దేశం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రస్థానం 25 సంవత్సరాలుగా కొనసాగుతుందని ఇప్పటి వరకు స్కూల్ ఇంటర్మీడియట్ రంగంలో ఉన్న మేము ఇంజనీరింగ్ రంగంలో ప్రవేశించామని మేము తీసుకున్న మొదటి సంవత్సరంలోనే విద్యార్థులకు 100శాతం ఉద్యోగాలు కల్పించామని దీనికి గాను తెలంగాణలోని బెస్ట్ ప్లేస్మెంట్



అవార్డు అందుకున్న ఏకైక ఇంజనీరింగ్ కళాశాలగా మా కళాశాల ఎంపికైందని అన్నారు.దీనితో పాటు యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించే సెమిస్టర్ ఫలితాలలో కూడా ముందంజలో ఉన్నామని తెలిపారు. ఈ వేడుక ఆటపాటలతో సభా ప్రాంగణం మారు మోగిపోయింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయిగీతిక, కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య, ప్రిన్సిపల్ డాక్టర్ పన్నాల కృష్ణమూర్తి, ప్రముఖ గాయకుడు రామ్ మిర్యాల, సీఈవో పుట్టా శ్రీనివాస్, డిజిఎం చేతన్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ వి.సుదర్శన్, రాజేష్, కృష్ణ ప్రసాద్,హరిప్రసాద్, శ్రీకుమార్, భావన, పద్మ, శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎంలు బ్రహ్మం, ప్రకాష్ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

## చెక్‌పోస్టులను తనిఖీ చేసిన కలెక్టర్

ఖమ్మం,మార్చి22, ప్రభాతవార్త:- చెక్‌పోస్టుల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. లోక్‌సభ సాధారణ ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్‌ను శుక్రవారం తనిఖీ చేశారు.చెక్‌పోస్టు ఏర్పాట్లు,



వాహనాల తనిఖీ రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని నగదు,మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు.పోలీస్ సిబ్బంది విధులు నిర్వహణ,ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు.వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్‌లోని వాహనం,నెంబరు,సమయం నమోదు చేయాలన్నారు.ప్రతి చెక్ పోస్ట్‌లో వీడియోగ్రఫీకి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉంటూ 24గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్పీసి ఎం.రాజేశ్వరి, పిఆర్ఎస్ఇ చంద్రమౌళి,ఇఇ వెంకటరెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, తహశీల్దార్ సురేష్, అధికారులు ఉన్నారు.

## పార్శిబంధంలో పోషణ పక్వాడ

కార్పొరేషన్, మార్చి22, ప్రభాతవార్త :- నగరంలోని ముస్తాఫానగర్‌లోని పార్శిబంధం ఏరియాలో పోషణ పక్వాడ ప్రోగ్రాం శుక్రవారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆర్.పుష్పలత హాజరై గర్భిణీలు, బాలింతలు,పిల్లలు, తల్లులు హాజరైనారు.గర్భిణీలకు శ్రీమంతాలు ఆరు నెలల పిల్లలకి అన్నప్రాసన చేయటం జరిగింది. గర్భిణీ బాలింతలకు పోషక విలువలు ఉన్న ఫుడ్ గురించి చిరుదాన్యాల గురించి తల్లులకు చెప్పడం జరిగింది.

## దేశం నేడు మోడీ చేతిలో అప్రజాస్వామిక దేశంగా తయారైంది

### జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

కార్పొరేషన్,మార్చి22, ప్రభాతవార్త:- నగరంలో యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్ ఎదురుగా నరేంద్రమోడీ బొమ్మలను నిప్పంటించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ ఎన్నికల దగ్గర పడుతున్న వేల నరేంద్రమోడీ ఓటమి భయంతో ప్రజాస్వామ్య వ్యవస్థలను అడ్డుపెట్టుకొని మూడోసారి అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషి చేస్తున్నారనా న్నరు.కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన బా ్యంక్ అకౌంట్‌ను సీజ్ చేస్తూ బ్యాంక్ అకౌంట్‌లో గల 135కోట్లను ఇన్‌కంటాక్స్ పేరుతో దోచేశారన్నారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు పెను ప్రమాదం అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం అధ్యక్షులు కొండూరు ఉదయ్‌కిరణ్, పాలేరు అసెంబ్లీ బొల్లం మహేష్‌యాదవ్,మధిర అధ్యక్షులు తోమాటి నవీన్‌రెడ్డి, వైరా అధ్యక్షులు పమ్మి ఆశోక్,సత్తుపల్లి అధ్యక్షులు మాళోత్ హుస్సైన్, సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మహ్మద్ ఫక్రుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిచ్చల అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్తి సహకారం

### శాసనమండలి సభ్యులు తాతా

కార్పొరేషన్,మార్చి22,ప్రభాతవార్త:- విదేశాల్లో ఉన్న విద్యార్థులకు ఎన్ఆర్ఐ పేరంట్స్ అసోసియేషన్ తరుపున తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని శాసనమం డలి



సభ్యులు,ఎన్ఆర్ఐ పేరంట్స్ ప్రధాన కార్యదర్శి తాతా మధుసూ దన్‌రావు అన్నారు. అసోసియేషన్ ఖమ్మంజిల్లా జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నగరంలోని వాసురెడ్డి కళ్యాణ మండపం నందు జరిగింది.ఈ సందర్భంగా జరిగిన ఎన్ఆర్ఐ పేరంట్స్ సమావేశానికి జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం.స్వరూపరాణి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మదుసూదన్‌రావు మాట్లాడుతూ విదేశాల్లోని పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ రాబోయే రోజుల్లో పూర్తి స్థాయి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిం చుకుంటామని సూచించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బత్తిని నీరజ, ఉపాధ్యక్షులుగా వై.శ్రీనివాసరావు, దుగ్గి లక్ష్మి,రాయల రవికుమార్, నెల్లూరు వీరబాబు, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.

# మహిళల భద్రతకు భరోసా

## సైకాలజిస్ట్ డాక్టర్ గీతా

క్రైం ఖమ్మం, మార్చి22,ప్రభాతవార్త:-
సమాజంలోని ప్రతి మహిళకు భద్రత భరోసా కల్పించడమే షీటీమ్ లక్ష్యమని రాష్ట్ర మహిళా భద్రత విభాగం సైకలాజిస్ట్ డాక్టర్ చల్లా గీతా అన్నారు. శుక్రవారం షీటీమ్స్ ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌ను పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ మహిళలను వివిధ పద్దతుల్లో వేదిస్తున్న బాధితులను గుర్తించి వారికి రక్షణ కల్పిస్తామన్నారు. ప్రయోగాత్మకంగా విధానాలను అవలంభిస్తూ తప్పులను తెలుసుకొని వారిలో మార్పు రావడానికి కృషి జరుగుతుందన్నారు. తప్పిదాలు చేసిన బాదు ్యల్లో మార్పు ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని ఆన్‌లైన్ కౌన్సిలింగ్‌ను చేపట్టామని వివరించారు. కుటుంబంలోని మహిళలకు తప్పనిసరి పరిస్థితుల్లో వారి వారి తల్లిదండ్రులు కూడా ఈ కౌన్సిలింగ్‌లో పాల్గొన్న



ప్రతి ఒక్కరికి పలుసూచనలు చేశారు. ఇదే తరహాలో పిల్లల ప్రవర్తన కూడా గమనిస్తూ బాద్యుల్లో మార్పునకు కొన్ని సూత్రాలను ఆమె బోదించారు. ఈ కార్యక్రమంలో సిఐ అంజలి షీటీమ్ బృందం పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## అనధికార వాహనాలపై కొరఢా

### ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసులు

క్రైం ఖమ్మం, మార్చి22, ప్రభాతవార్త:-
నగరంలో అనధికారికంగా రోడ్లపై తిరుగుతున్న వాహనాలపై శుక్రవారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కొరఢా ఝులిపించారు. నెంబర్ ప్లేట్ లేకుండా చక్కర్లు కొడుతున్న 13 ద్విచక్రవాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశామని ట్రాఫిక్ ఏసిపి బాణాల శ్రీనివాసులు తెలిపారు. పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు నిబంధనలు అతిక్రమించి తిరుగుతున్నటువంటి వాహనాల తనిఖీల్లో భాగంగా వివిద కూడల్లలో గుర్తించిన వాహనాలను కేసులు నమోదు చేసి వన్‌టౌన్, టూటౌన్, త్రిటౌన్ పోలీసులకు తరలించారు. ట్రాఫిక్ పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు వాహనాలపై రిజిస్ట్రేషన్ నెంబర్లను టిఎస్, ఏపి అక్షరాలతో చివరి రెండు నెంబర్లు కనిపించకుండా వివిధ రకాల స్టిక్కర్లు ప్లాస్టర్లు మాసు ్కలు వేసుకొని తిప్పుతున్న వాటిని కూడా పోలీసులు కనుగోన్నారు. మరికొన్ని వాహనాలకు ముందు నెంబర్ ప్లేట్ సక్రమంగా ఉన్నప్పటికి వాహనం వెనుకవైపు నెంబర్ ప్లేట్ మాత్రం కనిపించకుండా చేస్తున్న వాటితో పాటు రాంగ్ నెంబర్ ప్లేటుతో రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో పాటు చైన్ స్నాచర్లు నేరాలు చేస్తూ తప్పించుకునేందుకు పాల్పడుతున్న వికృతమైన వాహనాలపై కేసులు నమోదు చేశారు.

## తపస్సుకాలం పాపపరిహార పాదయాత్ర

కార్పొరేషన్, మార్చి22, ప్రభాతవార్త:-



తపస్సుకాలం పాపపరిహార పాదయాత్రను బల్లేపల్లి ఆరోగ్యమాత దేవాలయము నుండి కరుణగిరి, పుణ్యక్షేత్రం వరకు కొనసాగింది. సుమారు1000 మంది దాకా ఈ ర్యాలీలో పాల్గొన్నారు. క్రీస్తు ప్రభువుసిలువలో చనిపోయిన విధానాన్ని గుర్తు చేసుకుంటూ విశ్వాసులందరూ కలిసికట్టుగా ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో బల్లేపల్లి విచారణ, రఘునాథపాలెం విచారణ ఫాదర్స్ అంతోని, సహాయ గురువు విజయకుమార్, రఘునాథపాలెం విచారణ ఫాదర్ కొమరవెల్లి జోసెఫ్, సంఘ పెద్దలు దీక్షబ్రదర్‌లు, సిస్టర్స్, బల్లెపల్లి పెద్దలు సుదర్శన్‌రావు, జనార్దన్, రఘునాథపాలెం పెద్దలు చిరంజీవి, కె.వి.ఆర్.టీం లీడర్ పసలపూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు 200 రోజులు కల్పించాలి




### గోకినేపల్లి వెంకటేశ్వరరావు డిమాండ్

కార్పొరేషన్, మార్చి22, ప్రభాతవార్త:-
అఖిల భారత ప్రగతిశీల కిసాన్ మజ్దూర్ సంఘం జిల్లా కమిటి సమావేశం శుక్రవారం ఖమ్మంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్ శివలింగం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ గోకినేపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామి చట్టం పనులు 200రోజులు గ్రామాల్లో కల్పించాలని, రోజుకూలి రూ.600/-ఇవ్వాలని, మీటర్ల కోలతను పెట్టడం వల్ల కార్మికులకు తక్కువ వేతనం వచ్చి నష్టం జరగుతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేప ట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వేసవికాలంలో మెడికల్ కిట్లు, టెంటు, వాటర్, పనిముట్లు కార్మికులకు సప్లయి చేయా లన్న డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సం ఘం రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య, జిల్లా నాయకులు కంకణాల అర్జున్‌రావు, బీరెల్లి లాజర్, ఆవుల మంగతాయి, తిమ్మిడి హనుమంతురావు, వీర్ల వెంకట అప్పారావు, సోమన పల్లి వెంకటేశ్వర్లు, కూరాకుల నరసయ్య పాల్గొన్నారు.

## పల్లెదవాఖానకు ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, మార్చి22, ప్రభాతవార్త:
పల్లె దవాఖానలో వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, కూసుమంచి మండలం జుజ్జులరావుపేట గ్రామంలోని పల్లెదవాఖాన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బిపి, వ్యాదిగ్రస్తులకు ప్రతి నెలా మందులు



ఇవ్వాలన్నారు. పాము, కుక్కకాట్లకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట ప్రదర్శించాలన్నారు. గర్భిణిలకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం.రాజేశ్వరి, పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్‌రెడ్డి, కూసుమంచి ఎంపిడివో వేణుగోపాల్‌రెడ్డి, తహాశీల్దార్ సురేష్ ఉన్నారు.

## యశోదలో లండన్ తరహా రోబోటిక్ సర్జరీలు

### మోకాళ్ల నొప్పులకు శాశ్వత పరిష్కారం

### విలేకరుల సమావేశంలో డాక్టర్ సునీల్ వెల్లడి

ఖమ్మం, మార్చి22, ప్రభాతవార్త:-
మోకాళ్ల నొప్పులకు లండన్ తరహాలో రోబోటిక్ సర్జరీలు హైదరాబాదులోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో వైద్యం అందుబాటులో ఉందని సీనియర్ ఆర్థోపెడిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచపల్లి వెల్లడించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోకాళ్ల అరుగుదలకు అవసరమైన అత్యాధునిక శాస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటికే మూడు వందలకు పైగా రోబోటిక్ జాయింట్ రిప్లేస్‌మెంట్ వైద్యాన్ని విజయవంతంగా నిర్వహించామని అతి తక్కువ ధరలలో బాధితులకు తమ సేవలు అందించేందుకు సిద్దంగా ఉన్నామని ఆయన తెలిపారు. చాలామంది ఆపరేషన్లకు భయపడి ఇంజక్షన్లు మా త్రమే




వేయించుకుంటూ మోసపోతున్నారని, తాతా ్కలిక ఉపశమనం కోసం చేసే వైద్యం ఎంతవరకు నిలవదని, శాశ్వత పరిష్కార మార్గంగా అతి తక్కువ ధరల్లో హైదరాబాదులోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో ఇప్పుడు ప్రపంచంలో లండన్ తర్వాత అంతటి స్థాయి కలిగిన వైద్యం యశోదాలో ఉందన్నారు. లండన్‌లో ఇప్పటికే తన వైద్యసేవలు అందించి అక్కడ వేలాది రోబోటిక్ సర్జరీలు విజయవంతంగా పూర్తిచేసి ఇప్పుడు యశోదాలో తమ సేవలు కొనసాగిస్తున్నట్లు డాక్టర్ సునీల్ తెలిపారు. కేవలం1,50,000 మాత్రమే జాయింట్ రిప్లేస్‌మెంట్ ట్రీట్మెంట్ అందుబాటులో ఉందన్నారు. ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా సీతయ్య

### జాతీయ అధ్యక్షురాలు ఉత్తర్వులు జారీ

కార్పొరేషన్, మార్చి22, ప్రభాతవార్త:-
ఖమ్మం నగరంలోని 57వ డివిజన్‌లో నివశిస్తున్న రాయల సీతయ్యను తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అద్యక్షుడిగా నియమిస్తూ జాతీయ అద్యక్షురాలు డాక్టర్ ఉన్నం జ్ఞానసుందరి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేస్తూ నియమాక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం పొందుపర్చిన మానవహక్కుల పరిరక్షణకు నిరంతరం ప్రజలపక్షాన పోరాడాలని సూచించారు. ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా వారి హక్కులను కాపాడటంతో పాటు ఆపదలో ఉన్నవారికి సమన్యాయం, హక్కున చేర్చుకోవాలని సూచనలు సలహాలు అందజేశారు. ఖమ్మంజిల్లా మానవహక్కుల సంఘం అద్యక్షుడిగా ఈ సందర్భంగా రామకోటయ్యను కూడా నియమిస్తూ ఆమె ఉత్తర్వులు అందజేశారు. వీరి ఇరువురు నియామకంపట్ల ఆమె పుష్పగుచ్చాన్ని అందించి అభినందించారు. పలువురు హర్షిస్తూ జ్ఞాన సుందరి సముచిత న్యాయం కల్పిస్తూ అన్ని విధాల మానవహక్కుల విషయంలో సమర్దవంతంగా పనిచేస్తారని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు.




## ఉద్యానవన పంటల్ని ప్రోత్సహించాలి

### మిగులు బడ్జెట్‌ను కేటాయించాలి

### ఢిల్లీలో తుమ్మల యుగంధర్

రఘునాథపాలెం, మార్చి22, ప్రభాతవార్త:-



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికశాతం ఉద్యానపంటల్ని పండిస్తున్న రైతుల్ని ప్రోత్సహించాలని ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ కోరారు. శుక్రవారం ఢిల్లీలోని భారత ప్రభుత్వ ఆర్ట్ కల్చరల్ కమీషనర్ ప్రబత్‌కుమార్, ఆయిల్ కార్పొరేషన్ కమీషనర్ అజిత్‌కుమార్ సాహోను స్వయంగా కలిసి విన్నవించారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలం సింహభాగం శివారు గిరిజన తండాలో ఎక్కువ శాతం సన్నచిన్నకారు రైతులు ఉద్యానవన పంటల్ని సేంద్రియ పద్దతుల్లో సాగు చేస్తున్న వాటి వివరాలు సైతం ప్రస్తావించారు. తృణ దాన్యాలు, నూనె గింజలు, ఉద్యానవన పంటల్లో ప్రధాన పంటలుగా గుర్తించి రైతులకు ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లభించే విధంగా మిగులు బడ్జెట్‌ను కేటాయించే ఆవశ్యకతను వివరించారు. అంతరపంటలుగా వేరుశనగ, పొద్దు తిరుగుడు, శనగ వంటి పలు రకాల పంటల్ని ఉద్యానవన పంటల్లో సాగు చేస్తున్న సన్న చిన్నకారు రైతుల్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. తాను విన్నవించిన విన్నపాలకు సానుకూలత వ్యక్తం చేసిన ప్రబత్‌కుమార్, అజిత్‌కుమార్‌లకు తుమ్మల యుగంధర్ కృతజ్ఞతలు తెలిపారు.




## సంఘవిద్రోహశక్తులకు సహాయం చేస్తే కఠిన చర్యలు

- ఏ ఇబ్బంది వచ్చినా పోలీసుశాఖను సంప్రదించాలి
- మీకోసం అన్నివేళల అందుబాటులో ఉంటాం
- మణుగూరు మండలం వలస ఆదివాసీ గ్రామాల్లో పర్యటించిన డీఎస్పీ రవీందర్‌రెడ్డి



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22** సంఘ విద్రోహ శక్తులకు ఎవరైనా సహాయం చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఎట్టిపరిస్థితుల్లో ఆశ్రయం కూడా కల్పించవద్దని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని మారుమూల వలస ఆదివాసీ గ్రామాలు బుగ్గ, బుడుగులలో స్పెషల్‌పార్టీ పోలీసులతో కలిసి పర్యటించి స్థానికులతో మాట్లాడారు. ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును వినియోగించు కోవాలన్నారు. ఎవరికైనా ఏదైనా ఇబ్బంది వస్తే పోలీస్‌శాఖను సంప్ర దించాలని, మణుగూరు పోలీసులు మీకోసం అన్నివేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆదివాసీ వలస గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, ఎస్సై రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల కోసం అలుపెరుగని పోరాటం

- టీజేఎస్ జిల్లా నాయకులు తిప్పన సిద్దులు



అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 22 ః ప్రజల ఆకాంక్షల సాధన కోసం టీజేఎస్ అలుపెరుగని పోరాటం చేస్తుందని, తెలంగాణ జనసమితి పార్టీ జిల్లా నాయకులు తిప్పన సిద్దులు అన్నారు. శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ నాయకుల పరిచయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ రథసారధి తెలంగాణ జనసమితి పార్టీ చీఫ్ ప్రొఫెసర్ కోదండరామ్ నాయకత్వంలో పనిచేయడానికి టీజేఎస్ పార్టీ కండువా కప్పుకున్నానని ఆయన తెలిపారు. జనసమితి పార్టీలో మేధావులు, ఉద్యమ కారులు, అన్నివర్గాల ప్రజలు ఉన్నారని, పార్టీని అందరూ ఆదరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బరగడ దేవదానం, పగడాల కరుణాకర్‌రెడ్డి, ఎస్కే.నబీసాహెబ్, మూల నాగిరెడ్డి, పుల్లయ్య, రవి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక శ్రీమంతాలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 22 ః** మండలంలోని మల్లెలమడుగు పంచాయతీ సవళ్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శుక్రవారం సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. తొలుత చిన్నారికి అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ప్రమీల, సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి అరుణ, నాగమణి, సాహితి, దీప్తి తదితరులు పాల్గొన్నారు.



# వందరోజుల కాంగ్రెస్‌పాలన తుస్సు

- కాంగ్రెస్ అలిమికాని హామీలిచ్చింది
- హామీలు నెరవేర్చకుంటే వదిలపెట్టం
- పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22 ః** ప్రజలకు కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు దిలిపెట్టమని, వందరోజుల కాంగ్రెస్‌పాలన తుస్సుమన్నదని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో అలిమికాని అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీ వాటిని అమలుచేయలేక, చేతకాక చతికిలపడిందన్నారు. భద్రాచలం రాములవారి ఆశీస్సులతో ఈ ప్రభుత్వం ఐదేళ్లు కొనసాగాలని కోరుకుంటున్నామని, ఈ హామీలన్ని ఇవ్వకుంటే వదిలిపెట్టేదేలేదన్నారు. నోటికివచ్చిన కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిందని, ఇప్పటికీ రైతుబంధుకు మోక్షం లేదన్నారు. కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకునేందుకు 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, తెలంగాణ ప్రజలను అగౌరవపరిచిందని అన్నారు. ఆరు గ్యారెంటీలలో 13అంశాలు ఉన్నాయని, ఇందులో ఖాతాపెట్టే పథకాలు ఇచ్చిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్‌పార్టీ ఎందుకు హామీలు అమలు చేయలేకపోతుందన్నారు. ప్రభుత్వాన్ని నడిపించలేకపోతున్నారని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన అన్నిహామీలను అమలుచేశారని, కేసీఆర్‌కు ఎందుకు సాధ్యమైంది, మీకు ఎందుకు సాధ్యంకావడంలేదని ప్రశ్నించారు. ప్రజలు ప్రశ్నించే అవకాశం తమకు ఇచ్చారని, కాంగ్రెస్‌పార్టీకి కర్రుకాల్చి వాతపెడతామన్నారు. మహాలక్ష్మి పథకం ఎక్కడుందో చెప్పాలని, ముందు మహిళలకు రూ.2500లు ఇవ్వాలని, పెన్షన్లు పెంచాలని, రుణమాఫీ చేయాలని, కరెంటు నిరంతరం సరఫరా చేయాలని అన్నారు. ఇచ్చిన అన్ని హామీలు కాంగ్రెస్‌ప్రభుత్వం అమలుచేసేవరకు వెంటపడతామని, నిలదీస్తామని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన మాటప్రకారం పనిచేసే నాయకులను మంచిచేసేవారిని గుర్తుపెట్టుకోవాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సరైన బుద్ధిచెప్పాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, మాజీ సర్పంచ్ ఏనిక ప్రసాద్, రైతు సమన్వయసమితి అధ్యక్షులు ఆర్.వెంకట్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# పీకేఓసీ పీవో ఒంటెద్దు పోకడలు




- బెంబేలెత్తుతున్న కార్మికులు
- కొత్త సైట్‌ఆఫీసులో సౌకర్యాలు నిల్
- మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22 ః** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ ఒంటెద్దు పోకడగా వ్యవహరిస్తున్నారని ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పీకేఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, కార్మికులను చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. ఏఐటీయూసీకి మద్దతుగా వ్యవహరిస్తూ ఏరియాలో గెలుపొందిన ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీని పట్టించుకోవడం లేదన్నారు. ప్రైవేటు క్రషర్లకు ఇచ్చిన ప్రాధ్యానత కంపెనీ ఉద్యోగుల ఆరోగ్యంపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఏరియాలో కార్మికుల ఆరోగ్యం గాలిలో దీపంలా తయారైందన్నారు. పీకేఓసీ కొత్త సైట్ ఆఫీసులో సౌకర్యాలు నిల్ అని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండానే కార్మికులను కొత్త సైట్‌కు తరలించి వారి ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారన్నారు. కొత్తసైట్ ఆఫీసుకు పక్కనే ఉన్న లక్కీ క్రషర్ నుంచి విపరీతమైన దుమ్ము వెలువడుతుందని, నియంత్రకు కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేయడం లేదన్నారు. ఎండలు మండుతున్న దృష్ట్యా కార్మికులకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవడం లేదని పనిచేయాలంటే కార్మికులు బెంబేలెత్తిపోతున్నారన్నారు. ప్రతిరోజు డ్యూటీలకు వచ్చి వెళ్లే సమయంలో బొగ్గు లారీలు వస్తుండడంతో ప్రమాదాలు జరుగుతాయని భయమేస్తుందన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు కార్మికుల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. ఒంటెద్దు పోకడను మానుకొని కార్మికుల సమస్యలపై శ్రద్ధపెట్టాలని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బ్రాంచి సెక్రెటరీలు గట్టయ్యయాదవ్, షాబుద్దీన్, ఎస్.రాములు, మస్తాన్, నాయుడు, కరుణాకర్, జయరాజు, శ్రీనివాస్, సంతోష్‌చరణ్, రామారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ షమీమ్‌కు అభినందనలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22 ః



మణుగూరు పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే అబ్దుల్ షమీమ్‌ను శుక్రవారం మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అభినందించారు. ఇటీవల మణుగూరు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఆస్పత్రి నేత్రవైద్యాధికారి జి.సంజీవరావు ఐఫోన్ చోరీకి గురైంది. ఆయన ఫిర్యాదు మేరకు స్థానిక సీఐ ఆదేశాలతో వెంటనే దొంగను పట్టుకొని సెల్‌ఫోన్‌ను అప్పగించినందుకుగాను కానిస్టేబుల్ అబ్దుల్ షమీమ్‌కు మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అభినందిస్తూ క్యాష్ అవార్డు, షీల్డ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం

- మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22 ః** సింగరేణి కార్మికుల పక్షాన ఏఐటీయూసీ పోరాటం చేస్తుందని ఏఐటీయూసీ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఓసీ నందు నిర్వహించిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికులకు ఏకష్టం వచ్చినా ఎర్రజెండా అండగా ఉంటుందన్నారు. తొలుత పలువురు కార్మికులు ఏఐటీయూసీలో చేరడంతో వారికి యూనియన్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సాయిప్రకాష్, సురేందర్, సందీప్‌కుమార్, నరేందర్, కోటేశ్వరరావు, బ్రహ్మం, ముత్తప్ప, సుదర్శన్, సాంబశివరావు, కృష్ణ, విజయ్, రమేష్, ఏలేందర్, యుగంధర్, రంజాన్, నవీన్, రాంచందర్, బిచ్చు, లక్ష్మణ్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాయల సీతయ్య

కామేపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త) :
తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ అధ్యక్షులుగా రాయల సీతయ్యను నియమిస్తూ ఆ సంఘం నేషనల్ చైర్ పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞాన సుందరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కామేపల్లి మండలంలోని ముచ్చర్ల గ్రామానికి చెందిన సీతయ్య విలేకరులతో మాట్లాడుతూ.... భారత రాజ్యాంగంలో పొందుపరచిన మానవ హక్కుల రక్షణ సాధన కోసం



నిరంతరం ప్రజల పక్షాన నిలిచి వారి హక్కులను కాపాడుతామని వెల్లడించారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తమ హక్కులకు భంగం కలిగే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే తమకు తెలపాలని విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఎవరైనా అన్యాయానికి వివక్షతకు అణిచివేతకు గురి అయితే తమను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



కామేపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త):
కామేపల్లి మండలం గోవింద్రాల బంజర తండా 2 అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సీడీపీవో నారపరాజు దయామణి పాల్గొని ప్రీస్కూల్ మెటీరియల్ చూపిస్తూ తల్లులకు ప్రీస్కూల్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కిషోర బాలికలకు గర్భిణీ, బాలింతలకు పోషకాహారం తీసుకొనే విధానంలో నాణ్యత పరిమాణం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రీస్కూల్ తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలకు పరిసరాల పరిశుభ్రత, రక్తహీనతను ఎలా నివారించాలి తదితర అంశాలపై పిల్లలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, యువకులు, సూపర్‌వైజర్ బి.వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తదతరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలి:ఏసిపి



వైరారూరల్, మార్చి22, ప్రభాతవార్త:
ఎన్నికల నియమ నిబంధనలను పాటించడం సమాజంలో ప్రతిఒక్కరి బాధ్యత అని వైరా ఏసిపి రెహమాన్ అన్నారు. పార్లమెంటు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు వైరా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ బలగాలతో మండలంలోని అష్ణగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన రహదారుల్లో ఈ ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా ఏసిపి రెహమాన్ మాట్లాడుతూ ప్రస్తుతం అమల్లో ఉన్న కోడ్ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. మద్యం నగదు అక్రమ రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఒక వ్యక్తి రూ. 50వేలలోపు నగదు మాత్రమే తీసుకొని వెళ్లి వెసులుబాటు ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టులతో పాటు పల్లెప్రాంతాల్లో పోలీసులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. సమస్యాత్మక గ్రామాలపై పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీ నాయకులతో పాటు ప్రజలు సహకరించాలనానరు. రెస్టారెంట్‌లలో గ్రామాల్లోని బెల్టు షాపులు కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ ఎన్.సాగర్, వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలి: వాసిరెడ్డి



వైరా, మార్చి22, ప్రభాతవార్త:
వైరా నియోజకవర్గ కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు అధ్యక్షతన జరిగిన వైరా నియోజకవర్గ పార్లమెంటరీ సమావేశంలో రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నిర్ణయమే పార్టీ శిరోధార్యం, జిల్లాలో పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో పార్టీ నిర్ణయానికి కార్యకర్తలు, నాయకులు కట్టుబడి ఉండాలని అన్నారు. ఆదేశిస్తే జిల్లా పార్టీ తప్పక పోటీ చేస్తుందని రామనాథం తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రాలో ఎన్‌డిఏ చేరిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒకచోట ఒక విధానాన్ని అవలంబించి మరోచోట విధానాన్ని మార్చుకోవడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పెనుమార్పులు వస్తాయని అన్నారు. కావున నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర పార్టీ నిర్ణయం ప్రకటించే వరకు వేచిచూడాలని అన్నారు. నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం మహనీయుడు నందమూరి తారక రామారావుకు భారతరత్న అభివృద్ధి ఇవ్వాలని, 40 రోజులుగా కేతినేని హరికృష్ణ పోస్టుకార్డు ఉద్యమం చేపట్టి విజయవంతంగా పనిచేస్తున్నారని అభినందించారు. పార్టీ కార్యాలయంలో కూడా సంతకాల సేకరణ చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని అనానరు. ఈ సందర్భంగా పోస్టుకార్డు ఉద్యమంతో పాటు ఎన్‌టిఆర్‌కు భారతరత్న ఇవ్వాలని ఏకగ్రీవంగా పార్టీలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కేతినేని హరికృష్ణను పార్టీ అభినందించింది. నియోజకవర్గ సమావేశంలో తెలుగు రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణమోహన్, రాష్ట్ర నాయకులు వెంకట రామారావు పాలేరు నియోజకవర్గ ఇంచార్జి కొండబాల కరుణాకర్‌రావు, వైరా మండల అధ్యక్షులు కిలారు సురేందర్, కారేపల్లి మండల అధ్యక్షులు రామారావు, కొణిజర్ల మండల అధ్యక్షులు దామ శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు మందడపు మధుసూదన్‌రావు, ఆరెల రామయ్య, కూచిపూడి వెంకటరావు, జిల్లా నాయకులు కాకల రామారావు, పాలడుగు కృష్ణారావు, వైరా మండల నాయకులు, వైరా పట్టణ అధ్యక్షులు కార్యదర్శిలు రామకృష్ణ, రామారావు, రమేష్, మురళి, తెలుగు మహిళ మండల నాయకులు రాణి, జిల్లా నాయకులు కేతినేని హరీష్, చింతనిప్పు నాగేశ్వరరావు, జక్కంపూడి రామారావు, జయ, రావిళ్ళ అనంతరాములు, వైరా మండల నాయకులు మోతుకూరి వెంకటేశ్వరరావు, బిసి సెల్ మా నాయకులు పుల్లయ్య, దాసు, అజీర్ పాల్గొన్నారు.

## గుట్టపై క్రైస్తవ ఉపవాన ప్రార్థన



క్రైస్తవ సంఘ సభ్యులు, దారా వెంకటయ్య, దారా జాకోబు, దారా ప్రసాద్, చల్లా గోపి, చల్లా

వైరారూరల్, మార్చి 22, ప్రభాతవార్త:
వైరా మండలం రెబ్బవరం క్రైస్తవ విచారణ పరిధిలో గల కొండకొడిమ గుట్టపై శుక్రవారం ప్రత్యేక ఉపవాస ప్రార్ధన జరిగింది. వివిధ గ్రామాల నుండి క్రైస్తవ భక్తులు హాజరయ్యారు. ప్రత్యేక వాక్యపరిచర్య దివ్యపూజ, ఆరాధన, సిలువ మార్గము నడిచాయి. దీనికి రెబ్బవరం విచారణ కర్తలు రూబేను ఫాదర్, పాలడుగు ఫాదర్, ప్రసాద్‌ను పరిశుద్ధ ప్రార్ధన కార్యక్రమాలను నడిపించారు. వివిధ గ్రామాల పంతులు దీనిలో పాల్గొన్నారు. క్రీస్తు బోధనలో ఉన్న త్యాగం శాంతి, సహ నము, సంతోషము వివరించారు. ప్రతిఒక్కరూ సహనము వహించి జీవించాలని బోధించారు. ఈ కార్యక్రమంలో కొండకొడిమ




### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## గర్భిణీలకు,చంటి పిల్లకు పోషకాలతో కూడిన ఆహారం అవసరం



ఇల్లందు,అర్బన్‌మార్చి, ప్రభాతవార్త22:
గర్భిణీలకు, ఎదుగుతున్న పిల్లలకు కచ్చితంగా పోషకాలతో కూడిన ఆహారం అందించాల్సిన అవసరం మన పై ఉంది అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కవితఅన్నారు. శుక్రవారం పట్టణంలోని హమాలీబస్తీల-2 అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషన పక్వాడ్ కార్యక్రమం ఉద్దేశ్యాన్ని తల్లుకు, గర్భిణీలకు వివరించారు. ప్రోటీన్స్ తో కూడిన అహారం శరీర ఎదుగుదలకు దోహదం చేస్తుందన్నారు. దీన్ని గుర్తించి ఈ ఆహారాన్ని తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రం టీచర్ మల్లికాంబ, రత్నకుమారి, విజయకుమారి, వెంకటలక్ష్మి, నాగమణి, తారాబాయి, ఆదిలక్ష్మి, సుభద్ర, షాహిని, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బిజేపిని అంతమొందించాలి

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త22:



దేశాన్ని పాలించే బిజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు ప్రమాదకరంగ మారిందని కాంగ్రెస్ నాయకులు ఈసం నర్సింహారావు ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, మతోన్మాదంతో దేశంలో అరాచకపాలనను సృష్టిస్తు అన్నదమ్ములా జీవించే హిందు ముస్లిం, క్రిస్టియన్స్ మధ్య బిజేపి చిచ్చుపెడుతుతుందన్నారు. ఈ దేశంలో హిందువులు తప్ప మరో మతం వారు జీవించ వద్దనే ప్రధాన లక్ష్యంతో బిజేపి ప్రభుత్వం ఎత్తులు వేస్తుందన్నారు. ఈ సారి అదికారంలోకిబిజేపి వస్తే మతవిద్వేశాలతో దేశంలో అంతర్గ యుద్ధం జరగక తప్పదన్నారు. దీన్ని అడ్డుకోవాలంటే బిజేపిని అధికారంలోకి రానివ్వద్దన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామేపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త):
కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల 33/11కేవీ ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ మద్దులపల్లి ఫీడర్‌లోని మద్దులపల్లి, లాల్యతండా, కెప్టెన్ బంజర గ్రామాలలో శనివారం ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు. చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమం లైన్ల మరమ్మత్తులు ఉన్నందున విద్యుత్ సరఫరాలలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.



## పిహెచ్‌సిని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



*దమ్మపేట, మార్చి 22 (ప్రభాతవార్త):*
మండల కేంద్రం దమ్మపేటలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యాధికారిని డాక్టర్ శిరీష శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో వైద్యశాల ఆవరణను పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో డెలివరీల సంఖ్య పెంచాలని, ఆరోగ్య సూచికల రిజిస్టర్లు మంచిగా ఉండాలని, వేసవి దృష్టిలో పెట్టుకొని అన్ని ఉప కేంద్రాలలో ఓఆర్ఎస్‌లు ఉంచాలని, రిజిస్టర్లు సంక్రమంగా ఉండాలని, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుకృత, పిహెచ్‌సి వైద్యాధికారిని మణిదీప్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.1లక్షా80వేలు బంగారు ఆభరాలు చోరీ

*నేలకొండపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త):*
సూర్యాపేట జిల్లా కోదాడ బస్టాండ్‌లో శెట్టి కమలమ్మ అనే మహిళ ఖమ్మం వెళ్ళేందుకు శుక్రవారం ఆర్‌టిసి బస్ ఎక్కి ప్రయాణిస్తూ నేలకొండపల్లి బస్‌స్టాప్‌కు రాగా తన బ్యాగ్‌ను తెరిచి చూడగా అందులోని రూ.1లక్షా80వేలు విలువ గల బంగారు ఆభరణాలు, నాలుగు తులాల నల్లపూసల గొలుసు, మూడు తులాల చంద్రహారం అపహరణ జరిగింది. ఈ మేరకు బాధితురాలు శెట్టి కమలమ్మ నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. తన ప్రక్కన కూర్చున్న గుర్తు తెలియని మహిళ ఈ చోరీకి పాల్పడిందని, ఆగుర్తుతెలియని మహిళ నేలకొండపల్లి బస్‌స్టాప్‌లోనే బస్ దిగిందని, తనకు న్యాయం చేయాలని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి:కలెక్టర్



*ఖమ్మం రూరల్, మార్చి 22, (ప్రభాతవార్త*
లోక్‌సభ సాధారణ ఎన్నికల సందర్భంగా కూసుమంచి మండలం నాయక్‌గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం తనిఖీ చేశారు. చెక్‌పోస్టు ఏర్పాట్లు, వాహనాల తనిఖీ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలని అన్నారు. పోలీసు సిబ్బంది విధుల నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. వాహనాల తనిఖీకి సంబంధించి రిజిస్టర్‌లో ఏ వాహనం, నెంబర్, సమయం నమోదు చేయాలన్నారు. ప్రతి చెక్‌పోస్టులో వీడియో గ్రఫీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అప్రమత్తంగా ఉంటూ 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఏసీపి ఎం.రాజేశ్వరి, పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి ఎంపిడిఒ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలి

*ఖమ్మం రూరల్ మార్చి 22, (ప్రభాతవార్త*
పల్లె దవాఖానల్లో వైద్యసిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కూసుమంచి మండలంలోని జుజ్జుల్‌రావు పేటలోని పల్లె దవాఖానలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. షుగర్, బిపి, వ్యాధిగ్రస్తులకు ప్రతినెలా ఇవ్వాలన్నారు. పాము, కుక్కకాటుకు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఇడిడి చార్ట్ ప్రదర్శించాలన్నారు. గర్భిణులకు అవసరమైన పరీక్షలు సమయానుసారం చేయించాలని ఆయన తెలిపారు. పేదలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఏసీపి ఎం.రాజశ్వరి, పిఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకటరెడ్డి, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ విద్యార్థులకు విదేశీ విద్యపై అవగాహన



*అశ్వారావుపేట రూరల్, మార్చి 22 (ప్రభాతవార్త):*
స్థానిక వ్యవసాయ కళాశాలలోని విద్యార్థులు శుక్రవారం విదేశీ విద్యపై



అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కార్లెట్ ఐబిఎస్ ఓవర్సీస్ కన్సల్టెన్సీ కంపెనీ డైరెక్టర్ బి రవి పాల్గొని విదేశీ విద్యా అవకాశాలు, ఉన్నత చదువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. కంపెనీకి చెందిన మార్కెటింగ్ మేనేజర్ పి పుతిన్ మాట్లాడుతూ డిజిటల్ మార్కెటింగ్ యొక్క అవకాశాలు, ప్రాముఖ్యత గురించి వివరించారు. మాస్టర్ ట్రైనర్ పి శంకర్ విదేశీ విద్యకు అర్హత సాధించేందుకు జరిపే వివిధ పరీక్షల గురించి, నైపుణ్యాల శిక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ సెల్ ఇంచార్జి కోటేశ్వర్, డాక్టర్ శ్రావణ్ కుమార్, ఇంచార్జి అసోసియేట్ డీన్ డాక్టర్ కె గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో లక్ష్యాలు సాధించాలి



*అశ్వారావుపేట టౌన్, మార్చి 22 (ప్రభాతవార్త):*
అంకితభావం, క్రమశిక్షణతో ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగడం ద్వారా లక్ష్యాలను సాధించవచ్చునని ప్రముఖ విద్యావేత్త, కెరీర్ గైడెన్స్ కౌన్సిలర్ బి లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని నారంవారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్ఎం పి చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాలాన్ని బట్టి అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఉన్నతస్థానాలను అధిరోహించాలని అన్నారు. కావున విద్యార్థి దశనుండే లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు పట్టుదలతో కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బండి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్ రేణుక, కె రామారావు, హరినాద్‌బాబు, సుజాత, బుల్లెమ్మ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్లపల్లిలో పోషణ పక్వాడ్ కార్యక్రమం

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 22 (ప్రభాతవార్త):*
ప్రాజెక్టు పరిధిలోని జమ్మిగూడెం సెక్టార్ ఊట్లపల్లిలో శుక్రవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తల్లులకు చిరుధాన్యాల వలన అందే పోషకాల గురించి వివరించారు. సాధారణ పోషక పదార్థాలతో పాటు చిరుధాన్యాలను కూడా క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు తెల్లం మంగ, కేదారేశ్వరి, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త



### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## 23ను సేవ్ డెమోక్రసీ డే గా నిర్వహిద్దాం



*దమ్మపేట, మార్చి 22 (ప్రభాతవార్త):*
మార్చి 23న భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అమరవీరుల దినోత్సవాన్ని సేవ్ డెమోక్రసీ డేగా పాటించాలని సంయుక్త కిసాన్ మోర్చ పిలుపునిచ్చింది. ఈ మేరకు శుక్రవారం ఎస్‌కెఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. 23న మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కాగడాల, కొవ్వొత్తుల ప్రదర్శనలు, అమరవీరులకు నివాళులు అర్పించడం, సభలు, సమావేశాలు నిర్వహించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, వ్యతిరేక విధానాల నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రతిజ్ఞ చేశారు. శనివారం సాయంత్రం దమ్మపేటలో కొవ్వొత్తుల ప్రదర్శన ఉంటుందని ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో ఎస్‌కెఎం జిల్లా నాయకులు అమర్లపూడి రాము, దొడ్డ లక్ష్మీనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, సిపిఐఎంఎల్‌మాస్‌లైన్ ప్రజాపంథా నాయకురాలు తోడెం దుర్గమ్మ, కురసం ముత్యాలరావు, పండూరి వీరబాబు, కొప్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ ఉపాధ్యక్షునిగా ఘట్టం ఎర్రప్ప ఎన్నిక



*దమ్మపేట, మార్చి 22 (ప్రభాతవార్త):*
దమ్మపేట విశాల సహకార పరపతి సంఘం ఉపాధ్యక్షునిగా తెలుగుదేశం పార్టీకి చెందిన కాట్రం ఎర్రప్ప ఎన్నికయ్యారు. శుక్రవారం సొసైటీలో ఉపాధ్యక్షుని ఎన్నిక నిర్వహించగా ఎర్రప్ప ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన ఎర్రప్పను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, సొసైటీ డైరెక్టర్లు, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాట్రం స్వామిదొర, ఎండి వలీపాషా, గడ్డిపాటి సత్యం, కెవి తదితరులు పాల్గొన్నారు.






## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# రైతుల సేవలో అగ్రగామిగా సింగరేణి సొసైటీ

### సొసైటీ చైర్మన్ దుగ్గినేని



**కారేపల్లి, మార్చి 22, ప్రభాతవార్త :**
గత కొన్ని సంవత్సరాలుగా రైతులకు సంబందించి పలు సేవలను అందిస్తూ నేడు సింగరేణి సొసైటీ అగ్రగామిగా నిలిచిందని పాలకవర్గం ఐక్యతతోనే రైతులకు సేవలందించగలిగామని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం సంఘం మహాజన సభ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన సొసైటీ ఆవరణంలో జరిగింది. సొసైటీ పాలకవర్గం ఐక్యంగా రైతుకు సేవలందించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదేశాలతో జరిగిన ఈ మహాసభలో చైర్మన్ దుగ్గినేని మాట్లాడుతూ.... గడిచిన 4సంవత్సరాలలో సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల్లో వృద్ది సాధించిందన్నారు. గతేడాది రూ. 35.81లక్షలు లాభాలు గడించిందన్నారు. 2020 ఫిబ్రవరిలో అధికారం చేపట్టిన పాలకవర్గం సంఘంలో సభ్యులను 5698 రూ. 176.62లక్షలు వాతాధనం నుంచి 6493మందితో రూ. 196.80లక్షలకు పెంచుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం రుణాలు తీసుకున్న రైతులు 3914మంది ఉన్నారన్నారు. 2020లో రైతులకు రూ. 170.57లక్షలు ఇవ్వగా 2024 వరకు రూ. 1908.27లక్షలకు పెంచామన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి రైతు సేవకు అంకితమవుతున్నామన్నారు. రైతులు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రుణాలను రెన్యూవల్ చేసుకోవటం ద్వారా వడ్డీ రాయితీ, రుణమాఫీ మాఫీ అర్హత పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు ధారావత్ మంగీలాల్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, బానోత్ హీరాలాల్, దేగల ఉపేందర్, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బొల్లు హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

# గొంతు తడపండి ప్రభో...

**- అడుగంటిన భూగర్భ జలాలు- ఎండిన వాగులు, వంకలు, చెరువులు**
**-చుక్కనీరు దొరక్క అల్లాడుతున్న మూగజీవులు- ఎడారిని తలపిస్తున్న సాగర్ ఆయకట్టు పరిధి**
**-గ్రామాల్లో బోర్లు కూడా అడుగంటుతున్న దుస్థితి- నల్లాల్లో నీళ్ళు వచ్చే పరిస్థితి కరువు**
**-పట్టించుకోని అధికార యంత్రాంగం- సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించాలి**
**సాగర్ జలాలు విడుదల చేసి చెరువులు నింపి ఆదుకోవాలని ప్రజలు వేడ్కోలు**

**కొణిజర్ల,మార్చి22,ప్రభాతవార్త:**
మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులకు తోడు తీవ్ర ఎండలతో, భూగర్భ జలాలు అడుగుంటిపోయి వాగులు, వంకలు, చెరువులు చివరికి బావులు బోర్లలో కూడా నీళ్ళురాక అరకొర నీళ్ళ వనరులతో వేసిన పంటలు ఎండిపోవడంతో సాగర్ ఆయకట్టు పరిధిలో గల కొణిజర్ల





మండలం ఎడారిని తలపిస్తున్నట్లై అడవిలో, పొలాల్లో ఎక్కడా కనీసం ఒక్క చుక్క నీరు కూడా దొరకక గొంతు ఎండుతూ విలవిలలాడుతూ అల్లాడుతున్న మూగజీవుల దయనీయ స్థితి. మరోప్రక్క నల్లాల్లో చుక్కనీరు రాక అటుప్రజలు, ఇటు మూగజీవుల దీనస్థితిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కొణిజర్ల మండలంలో గత కొన్ని నెలలుగా మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడడమే కాక తీవ్ర ఎండలతో వాగులు, వంకలు, చెరువులు నీరు ఆవిరై ఎండిపోవడంతో వాటి ఆధారంతో అక్కడక్కడ వేసిన పంటలు ఎండిపోగా, చివరికి పొలాల్లో చుక్క నీళ్ళు దొరకక దాహంతో మూగజీవాలు అల్లాడుతున్న పరిస్థితులు మండలంలో తాండవించడంతో చూస్తున్న ప్రజలు ఆవేదనతో కనీసం ఈ ప్రభుత్వానికి కనికరమైన లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో ఉన్న చెరువులు, వాగులు, వంకలు ఎండిపోయి నెలలు గడుస్తున్నా అటు స్థానిక అధికార యంత్రాంగం గాని, ఇటు పాలకులు గాని కన్నెత్తి చూడకపోవడం వలనే, సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న కొణిజర్ల మండలంతో పాటు వివిధ మండలాలు కూడా ఎడారులను తలపిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. మరో ప్రక్క మండలంలోని వివిధ గ్రామపంచాయతీల్లో మిషన్ భగీరథ నీళ్ళునాలుగు ఐదు రోజులకు ఒకసారి వస్తుండడంతో సరిపడా నీళ్ళు అందక ప్రజలు అల్లాడుతున్న పరిస్థితులకు తోడు గ్రామాల్లో వేసిన బోర్లు కూడా అక్కడక్కడ



అడుగంటి పోతున్న పరిస్థితులు చూసి ప్రజలు ఆందోళన చెందడమే కాక పరిస్థితి ఇలానే ఉంటే పూర్తిస్థాయిలో బోర్లు అడుగంటి పోయే ప్రమాదం ఉందని ప్రజలు గొంతు తడపండి ప్రభో అని ఆందోళన చెందుతునాననరు. ఇట్టి విషయమై ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి సాగర్ ఆయకట్టులో ఉన్న చెరువులను తక్షణమే నింపి ప్రజల మూగజీవుల, పశు పక్షాదుల దప్పిక చల్లార్చి వాటిని రక్షించి ఆదుకోవాలని పలువురు ప్రజాస్వామిక వాదులు, నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# 23 నుంచి వేణుగోపాలస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

**వైరా,మార్చి22,ప్రభాతవార్త:**
తెలంగాణ బోర్డర్‌లో ఉన్న ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి గ్రామంలో స్వయంభు వేణుగోపాలస్వామి దేవాలయంలో 23 నుంచి 28వ తారీఖు వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఈ మేరకఉ దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. 23న శనివారం అంకురార్పణము, 24 ఆదివారం శేష వాహనం ఉత్సవం ఎదుర్కోలు ఉత్సవం, 25 సోమవారం రాత్రి 10గంటలకు స్వామి వారి తిరుకళ్యాణం, 26 మంగళవారం రథోత్సవం, 27 బుధవారం చక్రస్థానం పల్లకి ఉత్సవం తెప్పోత్సవం, 28 గురువారం పుష్పయాగంపవళింపు సేవ నిర్వహిస్తారు.



ఈ నెల 25న నెమలి గ్రామంలో జాతర జరగనుంది. 25వ తారీఖు జాతర నాడు వైరా బస్టాండ్ నుండి నెమలి వరకు బస్సులు నడుపుతామని మధిర ఆర్‌టిసి డిపో అధికారులు తెలియజేశారు. ఆరు రోజులు జరిగే బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను దేవాలయ చైరనమన్ కాపురి శశిరేఖ ఆలయ ఈవో నూతక్కి వెంకట సాంబవివరావు పర్యవేక్షిస్తున్నారు.

# ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేని వాటిపై స్పెషల్ డ్రైవ్



**కారేపలి, మార్చి 22, ప్రభాతవార్త :**
ఏలాంటి అనుమతులు లేని ద్విచక్ర వాహనాలను వినియోగిస్తూ నిబంధనలకు విరుద్దంగా నెంబర్ ప్లేట్ లేకుండా రోడ్లపై నడుపుతున్న వాహనాలపై కారేపల్లి ఎస్సై రాజారామ్ శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నెంబర్ ప్లేట్ లేకుండా ఉద్దేశ్యపూర్వకంగా నెంబర్ ప్లేట్ తొలగించి రోడ్లపై నడుపుతున్న వాహనాలపై 420 కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్సై పేర్కొన్నారు. చలానాల నుండి తప్పించుకోవడంతో పాటు పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ నెంబర్‌లోని టీఎస్, ఏపీ అక్షరాలతో పాటు చివరి 2రెంబర్‌లు కనిపించకుండా స్టిక్కర్స్, ప్లాస్టర్స్, మాస్క్ వేస్తున్నారని, కొన్ని వాహనాలకు ముందు నెంబర్ ప్లేట్ సరిగా ఉన్నప్పటికి వెనుక నెంబర్ ప్లేట్ మాత్రం బెండ్ చేస్తున్నారని అన్నారు. ఇలాంటి రాంగ్ నెంబర్ ప్లేట్లతో రోడ్లపై వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని వారిపై కేసులను బుక్ చేయడం జరుగుతుందని ఎస్సై రాజారామ్ తెలిపారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలిస్తున్న పంచాయతీ కార్యదర్శి



**కారేపల్లి,మార్చి 22, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం భాగ్యనగర్‌తండా గ్రామపంచాయితీలో శుక్రవారం పారిశుద్ధ్య పనులు పంచాయితీ కార్యదర్శి జి సురేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రధాన రహదారి మార్గంలో మురికి నీరు నిల్వ ఉండడంతో వాటిని పూర్తిగా అయితే సిబ్బంది ద్వారా తొలగించారు. డ్రైనేజీలలో పూడిక తొలగిస్తూ మురికి నీరు దిగువ ప్రాంతాలకు వెళ్ళే విధంగా చర్యలు చేపట్టారు. అదే విధంగా రహదారులలో చెత్తాచెదారం తొలగించడంతో పాటు రహదారికి అడ్డుగా ఉన్న రాళ్ళను సైతం తీసివేశారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ... పంచాయితీలో వేసవి కాలమందు నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామన్నారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీటి బోర్ల మరమ్మత్తులతో పాటు త్రాగునీటి సరఫరా ప్రతినిత్యం అన్ని ప్రాంతాలకు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నీటిని వృధాగా వేయవద్దని ఇళ్ళలో తమ అవసరాలు తీరిన తర్వాత పంపును కట్టివేయాలని అన్నారు. రహదారులపై వృధాగా నీరు రాకుండా స్దానికులే చూడాలన్నారు. గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజు చెత్తాచెదారం తొలగిస్తున్నామని తెలిపారు.

## సీ విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొదించుకోవాలి



తల్లాడ, మార్చి 23, ప్రభాతవార్త

సీ విజిల్ యాప్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొదించుకోవాలని సెక్టార్ అధికారి యం. అశోక్ కోరారు. శుక్రవారం నూతనకల్ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అనంతరం ఎలక్షన్ ఆదేశాల మేరకు సి విజిల్ యాప్‌పై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సి విజిల్ యాప్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఓటరు నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. ప్రధానంగా విద్యార్థినీ విద్యార్థులు ఓటు విలువపై తల్లిదండ్రులకు అవగాహన పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ఇజాజ్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన మెగా కంటి వైద్య శిబిరం



పెనుబల్లి, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని వియం. బంజర్ శ్రీ రాజసాయి మందిరం ఆధ్వర్యంలో ఖమ్మం మమత మెడికల్ కళాశాల అండ్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ఆధ్వర్యంలో పెనుబల్లిలో పల్లపోతుల సావిత్రి - రామకృష్ణారావు ఆర్యవైశ్య కళ్యాణ మండంలో శుక్రవారం నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరం, ఉచిత కంటి ఆపరేషన్లు విజయవంతమైనాయి. ఈ శిబిరంలో 350 మంది కంటి సమస్యతో బాధపడే వారికి చికిత్స చేసి మందులు ఉచితంగా ఇచ్చి, కంటి ఆపరేషన్ అవసరమైన 125 మందిని రెండు దఫాలుగా ఖమ్మం మెడికల్ కాలేజికి బస్సులో 50 మందిని ఖమ్మం కంటి ఆపరేషన్ నిమిత్తం తరలించారు. ఈ శిబిరాన్ని శ్రీ రాజసాయి మందిరం వీఎం. బంజర్ చైర్మన్ జెన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, మమత డాక్టర్లు కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. సాయి అభి, డాక్టర్ కె. సాయి అభినందన్, డాక్టర్ సాయి తేజ, డాక్టర్ మానస, డాక్టర్ సదానందం, పెనుబల్లి ఆఫ్తాలజిస్ట్ కె. ప్రశాంత్, బి. వాసు, జి. గోపి, ఎన్. సైదమ్మ, మౌనిత కుమారి, వంగా నిరంజన్, ఎస్‌కె. చాంద్‌సాహెబ్, శ్రీను, నరసింహారావు, భీమిరెడ్డి శ్యామల, శిరీష, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన కల్పిస్తున్న సెక్టార్ అధికారి

సత్తుపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:



దేశ వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికలకు మే 13న నిర్వహించున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించడంతో నియోజకవర్గంలోని అధికారులు ఎన్నికలు సజావుగా జరిగేందుకు అప్రమత్తమయ్యారు. దీనిలో భాగంగా సత్తుపల్లి 22వ సెక్టార్ అధికారి యు. నర్సింహారావు తనకు కేటాయించిన సిద్దారం, గౌరిగూడెం, సధాశివునిపాలెం, తుమ్మూరు గ్రామాల్లోని ఓటర్లు సజావుగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు శుక్రవారం పై గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహనలో సి విజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్, కాల్ సంటర్ 1950 తదితర వాటి గురించి సె క్టార్ అ ధికారి నర్సింహారావు ఓటర్లకు వివరించడం జరిగింది. మోడల్ కోడ్ ఆఫ్ కండాక్ట్ ఎవరూ అతిక్రమించి ఓటర్లు ఎలాంటి ప్రలోబాలకు గురి చేసినా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కాల్ సెంటర్ 1950 కి సమాచారం ఇచ్చిన వెంటనే 24. గంటల్లోనే అట్టి సమస్యను పరిష్కారం చేయడం జరుగుతుందని సెక్టార్ అధికారి నర్సింహారావు తెలిపారు.

## ప్రపంచ నీటి దినోత్సవ ప్రతిజ్ఞ



కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం ప్రతిజ్ఞ మరియు సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటిని ఏ విధంగా ఉపయోగించాలి, దాని యొక్క ఆవశ్యకత మీద ఖమ్మం వక్త రోటరీ క్లబ్ జేవీఎస్ చంద్రశేఖర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు నుందు ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు 230 మంది చిన్నారులకు నీటి వినియోగం, బయోడైవర్సిటీ అంశాల పైన మత్స్యసంపదారించుకోవడం వలన నీటి ఆవశ్యకత అలాగే పశుపక్షాదులు వల్చర్ రాబందులు అన్ని కూడాను మన యొక్క ప్రకృతిలో జీవించినట్లయితే మనకి కప్పలు లేని కారణం చేత డెంగ్యూ వ్యాధులు వస్తున్నాయని, పక్షులకు ఏ విధంగా మనం ఆదరించి పెంచాలి, నీటి వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలి తదితర వాటిపై కూలంకుషంగా విశ్లేషించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్ మిస్టర్ పత్తిపాటి నివేదిత అధ్యక్షతన సభా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయినీ జొన్నలగడ్డ నాగలక్ష్మి, స్టాఫ్ సెక్రటరి మేడరాజు శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం వక్త రోటరీ క్లబ్ జేవీఎస్ చంద్రశేఖర్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## టీబీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని బాలపేట గ్రామంలో శుక్రవారం జిల్లా టిబి నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు డాక్టర్ ఐ. రత్న మనోహర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించి, టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె దవకానా డాక్టర్ శ్రీకాంత్ టిబి వ్యాధి లక్షణాలు, నివారణకై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. టిబి వ్యాధి లక్షణాలు కనిపించినట్లయితే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టిబి నివారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వై. సురేష్, పంచాయితీ సెక్రటరి మహేష్, హెల్త్ అసిస్టెంట్ అమృతరాజు, ఎల్.టి. కృష్ణ, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## సాయి స్ఫూర్తిని సందర్శించిన స్టేట్ బోర్డ్ సెక్రటరీ

సత్తుపల్లి,మార్చి 22, ప్రభాతవార్త:



సత్తుపల్లి మండలం, బి గంగారంలోగల శ్రీ సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ సెక్రటరీ ఎ. పుల్లయ్య శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలో ఉన్నటువంటి అన్ని వసతులను పరిశీలించడంతో పాటు కళాశాలలోని లైబ్రరీ విభాగాలకు సంబంధించిన ల్యాబ్స్ తరగతి గదులు, ఆడిటోరియం భవనం, హాస్టల్స్ మొదలగు వాటిని సందర్శించడం జరిగింది. కళాశాల ఆవరణలో గ్రీనరీని క్షుణ్ణంగా పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. సలహాలు ఇచ్చారని కళాశాల ప్రిన్సిపల్ డా. ఊటుకూరి శేషారత్నకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డిప్లొమో డీన్ దొమ్ముంద్రు రాంబాబు, అన్ని బ్రాంచ్‌ల విభాగాధిపతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు



తల్లాడ, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని అంగన్‌వాడీ సెక్టార్ మల్లవరం-4 అంగన్‌వాడీ కేంద్రం ఏడబ్ల్యూసిలో శుక్రవారం పోషణాపక్షం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలలో పోషకాహార లోపాన్ని నిర్మూలించాలని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, చిన్న పిల్లలకు అన్న ప్రాశన, అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కృష్ణకుమారి, సూపర్‌వైజర్ హబీబున్నీసా బేగం, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామునికి తలంబ్రాలు సమర్పించుటకు కాలు నడకన భద్రాచలం



కల్లూరు, మార్చి 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామపంచాయితీ నుండి భద్రాచలంకు ఒలిచిన తలంబ్రాలు శ్రీరామునికి సమర్పించుటకు కాలు నడకన భద్రాచలం మహిళలు, పురుషులు కలిసి 110 మంది భక్తులు తెల్లవారుజామున గం. 5.00లకు పడమట లోకారం మీదుగా అన్నారుగూడెం నుంచి భద్రాచలం హైవే రోడ్డుకు కాలు నడకన దారిన తలంబ్రాలు తీసుకుని బయలుదేరారు. భక్తులు పది రోజుల నుండి రామ నామం జపిస్తూ, ధాన్యమును, ఒలిసిన తలంబ్రాలు సుమారు రెండు కోట్ల వడ్ల గింజలు గోటితో వలసి భద్రాచలం శ్రీరాముల వారికి సమర్పించుటకు వెళ్ళారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

సత్తుపల్లి, మార్చి 22, ప్రభాతవార్త:

సింగరేణి ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో కిష్టారంలో గత రెండు రోజుల నుండి మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల మేరకు కిష్టారం ఓసీ పరిధిలోని అంబేద్కర్‌నగర్, బీసి కాలనీలో ప్రాథమిక పాఠశాల నందు గురు, శుక్రవారాలు మెగా వైద్య శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు ప్రారంభించారు. 140 మంది వరకు వచ్చి వివిధ రకాల వైద్య మరియు రక్త పరీక్షలు చేయించుకోగా వారికి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు.. సింగరేణి ప్రత్యేక వైద్యాధికారులు చర్మ వైద్య నిపుణులు డా.పి. శ్రీకాంత్‌రావు, మానసిక వైద్య నిపుణులు డా. డి. స్రవంతి, మరియు ప్రత్యేక డాక్టర్లు శ్రీకాంత్, స్రవంతి, స్థానిక డిస్పెన్సనరీ వైద్యాధికారులు పరుశురామ్, శిరీషలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాలకుర్తి సునీత రాజు, చెట్టుమాల రేణుకా ఈశ్వర్, ఓసీ యూనియన్ నాయకులు భరణి (ఎఐటియుసి), బాలాజీ (ఐఎన్‌టియుసి), సంక్షేమాధికారి విజయ్ సంధీప్; కిష్టారం గ్రామస్తులు నాగమణి, చిట్టెమ్మ, శ్రీను, నాగేశ్వరరావు,జ గన్, రమేష్ పాల్గొన్నారు.

# చెరువుమాధారం మినిస్టేడియం నిర్మాణం హుళక్కేనా...?

**-ఆరేళ్ళుగా శంఖుస్థాపనకే పరిమితమైన మినిస్టేడియం**
**-క్రీడాకారుల ఆశలు అడియాశలేనా...కేటాయించిన నిధులు ఏమైయ్యాయి**
**-మంత్రి 'పొంగులేటి' చొరవ చూపాలని క్రీడాకారుల వినతి**

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*

క్రీడాకారులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న చెరువుమాధారం మినిస్టేడియం నిర్మాణం కేవలం శిలాఫలకంకే పరిమితమైంది. గత ఆరేళ్ళుగా ఇక్కడ మినిస్టేడియం నిర్మాణంకు



కేటాయించిన స్థలంలోని శంఖుస్థాపన శిలాఫలకం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ శిధిలమౌతు 'మౌనసాక్షి'గా మిగిలింది. భారీగా నిధులు మంజూరైనా నేటికి మినిస్టేడియం నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందం'గా మారింది. ఇక్కడ మినిస్టేడియం నిర్మాణం అవుతుందనుకున్న క్రీడాకారుల ఆశలపై 'నీళ్ళు' చల్లారు. మినిస్టేడియం నిర్మాణంకు కేటాయించిన నిధులు ఉన్నాయా, లేక ప్రక్కదారి పట్టాయా..? అనేది కూడా తెలియని అయోమయ, సందిగ్ధ పరిస్థితి నెలకొంది.



క్రీడాకారుల ఆశలు అడియాశలుగా మారింది. చెరువుమాధారం మినిస్టేడియం నిర్మాణం హుళక్కేనా...? చెరువుమాధారం మినిస్టేడియం నిర్మాణంకు సంభందించి వివరాలు ఈవిధంగా ఉన్నాయి. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు 2018లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక మినిస్టేడియంను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా చేపట్టింది. దీంట్లో భాగంగానే పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామంలో మినిస్టేడియం నిర్మాణం కోసం ప్రభుత్వం స్థలం కేటాయించింది. జిల్లా స్పోర్ట్స్ అధార్టీ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం వారు నిర్మాణం జరుపనున్న ఈ మినిస్టేడియం నిర్మాణ పనులకు అప్పటి రాష్ట్ర రహదారులు, భవనాలు, శిశు, సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో దాదాపు రూ.265లక్షలు నిధులు కేటాయించారు. అంతేకాకా, 2018 మార్చి 3వ తేదీన చెరువుమాధారం మినిస్టేడియం నిర్మాణంకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపన చేసారు. క్రీడాకారులను, ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చెరువుమాధారం మినిస్టేడియం ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించడం విశేషం. తొలుత మినిస్టేడియం నిర్మాణంను మండల కేంద్రమైన నేలకొండపల్లిలో నిర్మాణం చేయాలని అనుకున్నప్పటికి మినిస్టేడియంకు అవసరమైన ప్రభుత్వ స్థలం లేకపోవడ ం గమనార్హం. దీంతో

చెరువుమాధారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన స్థలంలో మినిస్టేడియం నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో చెరువుమాధారం గ్రామంలో మినిస్టేడియం నిర్మాణమౌతుందని ఈ ప్రాంత క్రీడాకారులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రోజులు, నెలలు,



సంవత్సరాలు గడుస్తున్నా మినిస్టేడియం నిర్మాణం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. ఈ మినిస్టేడియం నిర్మాణంను తొందరగా చేపట్టాలని క్రీడాకారులు పలువురు ప్రజాప్రతినిధులకు, జిల్లా కలక్టర్‌కు పలు పర్యాయాలు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికైనా, స్థానిక పాలేరు శాసనసభ్యుడు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవ తీసుకుని చెరువుమాధారం మినిస్టేడియం నిర్మాణం పనులు జరిగే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత క్రీడాకారులు

# కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్‌గా గుజ్జర్లపూడి రాంబాబు

*కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*

కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్‌గా పింజరమడుగు గ్రామానికి చెందిన గుజ్జర్లపూడి రాంబాబును శుక్రవారం ఏకగ్రీవంగా డైరెక్టర్‌లు ఎన్నుకున్నారు.గతంలో చైర్మన్‌గా ఉన్న తీర్థాల చిదంబరరావు పై డైరెక్టర్‌లు అవిశ్వాస తీర్మానం పెట్టారు.కాగా అప్పటి వైస్ చైర్మన్‌గా ఉన్న కాట్రాల రోశయ్యను తాత్కాలిక చైర్మన్‌గా బాధ్యత

లు అప్పగించారు.అయితే డైరెక్టర్‌లు రోశయ్య పై కూడా అవిశ్వాసం పెట్టారు.దీంతో 11మంది డైరెక్టర్‌లతో అసిస్టెంట్ రిజిష్ట్రర్ సిహెచ్ రవికుమార్ 20వ,తేదీన కామేపల్లి సొసైటీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి లాటరీ పద్ధతిలో దొంగల వెంకటనర్సమ్మను తాత్కాలిక వైస్ చైర్మన్, చైర్మన్‌గా ఎన్నిక చేస్తూ బాధ్యతలు అప్పగించారు. అయితే వైస్ చైర్మన్‌ను నియమించాలని అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో 11మంది డైరెక్టర్‌లతో సమావేశాన్ని





ఏర్పాటు చేసి వైస్ చైర్మన్‌గా రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అయితే చైర్మన్‌ను తిరిగి ఎన్నిక చేసే వరకు తాత్కాలిక చైర్మన్‌గా రాంబాబు కొనసాగుతారని అసిస్టెంట్ రిజిస్ట్రార్ రవికుమార్ ఈ సందర్భంగా తెలిపారు.రాంబాబు

వైస్ చైర్మన్‌గా ఎన్నిక కావడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్,ఎస్‌కె ఫత్తే అహ్మద్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,నల్లవెూతు వెంకటనర్సయ్య, వరికొల్లు సైదులు, మాలోత్ బావ్‌సింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, తుమ్మలపల్లి వీరయ్య, బత్తుల నాగరాజు, దొడ్ల వేణు, సీఈవో జి.నాగయ్య,అసిస్టెంట్ రిజిస్ట్రార్‌లు ఎమ్మస్ మురళీధర్‌రావు, ఎస్‌కె మౌలానా, రాయల లక్ష్మయ్య, కొర్ర రాములు,నల్లమోతు రవి,ఏపూరి మల్లిఖార్జున్,భట్టు నాను,గుండపిన్ని వెంకటరమణ,ములకలపల్లి కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పండితాపురంలో ముగిసిన మహోత్సవ వేడుకలు

*కామేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*

పండితాపురం గ్రామంలో ఈ నెల 19 నుండి నిర్వహించిన శ్రీపార్వతి సమేత రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు, జాతర, పూర్ణాహుతి కార్యక్రమంతో శుక్రవారం ప్రశాంతంగా విజయవంతంగా ముగిశాయి. డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు, సీనియర్ న్యాయవాది బోడేపూడి విఠల్‌రావు నేతృత్వంలో కొమ్మినేపల్లి, కొండాయిగూడెం, పండితాపురం భక్త బృందం సహకారంతో ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి.మొదటిరోజు తోరణాలంకరణ, దేవుని పెండ్లి కుమారుని చేయుట, పూజ, 2వ రోజు అర్ధరాత్రి 12గంటలకు స్వామి వారి కళ్యాణం, 3వ రోజు గ్రామంలో భారీ ఎత్తున దేవుని ఊరేగింపు కార్యక్రమం, 4వ రోజు వేదమంత్రాలు మధ్య అగ్నిదేవుని ఆవాహన చేసి, మహా పూర్ణాహుతి కార్యక్రమం చేసి ఉత్సవాలు



ముగిసినట్లుగా ప్రకటించారు. వసంత పంచమి వేడుకలుగా భక్తజనాలు రంగులు చల్లుకుని పులకించిపోయారు. 4రోజుల పాటు ఎంతో క్రమశిక్షణతోకళ్యాణోత్సవం, జాతర కార్యక్రమాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని మల్లిబాబు యాదవ్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వేద పండితులతో పాటు మహోత్సవ కమిటీకి చెందిన బానోతు నర్సింహానాయక్, మేకల మల్లిఖార్జునరావు, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, మేకల లక్ష్మీనారాయణ, తొండల ముత్తయ్య, జలగం శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు, తోటకూరి భద్రయ్య, జన్నారపు లింగయ్య, బండి లక్ష్మీ నర్సు, బండి ఎల్లయ్య, బద్దెల శేఖర్, దేరంగుల తిరపయ్య, బత్తుల రాంబాబు, చల్ల మల్లయ్య పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

# డిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు అప్రజాస్వామికం

*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*



ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధ్యక్షుడు, డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను కేంద్ర ప్రభుత్వం ఈడిని అడ్డుపెట్టుకుని అరెస్టు చేయడం అన్యాయమని,

అప్రజాస్మామికమైన చర్య అని నేలకొండపల్లి మండల సిపిఐ సహయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు విలేకరులతో మారిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్షపార్టీలకు చెందిన నాయకులను, ముఖ్యమంత్రులను అరెస్టు చేసి జైల్లో పెట్టడం కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు చర్యలేనని ఆయన అన్నారు. కేజ్రీవాల్ అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన చెప్పారు.

# అమరజీవులు ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి




*నేలకొండపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:*

సిపిఎం సీనియర్ నాయకులు అమరవీరులు గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణ ఆశయాల సాధన కోసం సిపిఎం కార్యకర్తలు ఉద్యమించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం అనాసాగరం గ్రామం నందు సిపిఎం పార్టీ గ్రామ కమిటి ఆధ్వర్యంలో అమరవీరులు గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణల 50వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అమరవీరులస్థూపాల వద్ద గల చిత్ర పటంలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణలు సిపిఎం పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పని చేస్తూ అనాసాగరం గ్రామంతో పాటు పరిసర గ్రామాలలో సిపిఎం పార్టీని అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేసారని ఆయన కొనియాడారు. గ్రామంలో సిపిఎం పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక 1974 మార్చి 21న గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణలను కాంగ్రేస్ గుండాలు అత్యంత దారుణంగా హత్య చేసారని ఆయన చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం కార్యకర్తలు ఎర్రజండా సారధ్యంలో ఉద్యమించడమే గుడవర్తి రామయ్య, పాపినేని నారాయణలకు ఇచ్చే ఘనమైన నివాళులు అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అమరవీరులు గుడవర్తి రామయ్య కుమారుడు సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, అమరవీరుడు పాపినేని నారాయణ కుమారుడు పాపినేని వెంకటేశ్వర్లు, మండల, గ్రామ సిపిఎం నాయకులు ఎడ్ల తిరుపతిరావు, తుమ్మలపల్లి వెంకటనర్సయ్య, నున్న మధుసూదనరావు, బొడ్డు మధు, బొడ్డు బాబూరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం టెన్నిస్ ధృవతార

## తెలంగాణ నుండి జాతీయస్థాయికి ఎదిగిన ఆణిముత్యం

## ఆర్థికంగా అండ లభిస్తే మెరుగైనా ఫలితాలు సాధిస్తా

## యామలపల్లి సహజ



**ఖమ్మం స్పోర్ట్స్, మార్చి21, ప్రభాతవార్త:**
చిన్నతనంలో స్నేహితులతో కలిసి సరదాగా రాకెట్ పట్టిన ఆ చిన్నారి... పదేండ్లు వచ్చేసరికి టెన్నిస్‌నే కెరీర్‌గా ఎంచుకోవాలని నిర్ణయించుకుంది. టెన్నిస్‌లో శిక్షణ ప్రారంభించిన ఆ అమ్మాయి అంచెలంచెలుగా ఎదుగుతూ, భారత జాతీయ జట్టులో స్థానం దక్కించుకుంది. ఆ అమ్మాయి ఖమ్మంకు చెందిన యామలపల్లి సహజ.

సహజ తల్లిదండ్రులు యామలపల్లి భవానీప్రసాద్, సుప్రీయలు. ఖమ్మం వాస్తవ్యులైన వీరు, హైదరాబాద్‌లోని ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగ నిమిత్తం మకాం హైదరాబాద్‌కు మార్చారు. సహజ పదోతరగతి వరకు హైదరాబాద్‌లోని విజ్ఞాన్‌స్కూల్లో, ఇంటర్ సిద్దార్ధ జూనియర్ కళాశాలలో చదివారు. పదో ఏట నుండే టెన్నిస్ శిక్షణ ప్రారంభించిన సహజ ఇంటర్ తర్వాత ఇండియా నేషనల్ ర్యాంకింగులో 20వస్థానం పొందారు. స్పోర్ట్స్ కోటాలో వందశాతం స్కాలర్‌షిప్‌తో అమెరికాలో డిగ్రీ చదువుటకు అర్హత పొంది టెక్సాస్‌లోని సామ్‌హోస్టన్ స్టేట్ యూనివర్శిటీలో ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రీషన్‌లో డి గ్రీని పూర్తి చేశారు. సహజలోని టెన్నిస్‌పై ఆసక్తిని గమనించిన ఆమె తండ్రి భవానీప్రసాద్, ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఉద్యోగం వదులుకొని పూర్తిస్థాయిలో తన కుమార్తె కెరీర్‌పై దృష్టి పెట్టారు. డిగ్రీ పిదప స్వదేశానికి చేరుకున్న సహజ టెన్నిస్‌పై పూర్తి దృష్టి పెట్టారు. మద్యతరగతి కుటుంబానికి చెందిన సహజ మొదట టెన్నిస్ శిక్షణకు ఖర్చు భరించలేక వెంయ్యరాపాయల షీజుతో, యూట్యూబ్ చూస్తూ, టెన్నిస్ శిక్షణ పొందారు. గత రెండు సంవత్సరాలుగా బెంగుళూరు పిబిఐ అకాడమీలో కోచ్ సీజర్ మొరాల్స్ వద్ద శిక్షణ పొందుతున్నారు. 2021 సంవత్సరంలో ప్రపంచ ర్యాకింగులో 1300సానంలో ఉన్న సహజ, రెండేళ్ల శిక్షణలో రాటుదేలి, తన ర్యాంకింగును మెరుగుపర్చుకొని, ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగులో 306, నేషనల్ ర్యాంకింగులో నెంబర్2, తెలంగాణ ర్యాంకింగులో నెంబర్1గా ఉన్నారు. టెన్నిస్ కెరీర్‌లో కళాశాల స్థాయిలో 2017 నుండి 2021 వరకు మూడు సార్లు సౌత్ ల్యాండ్ కాన్ఫరెన్స్ ఉమెన్ టెన్నిస్ ప్లేయర్‌గా, టెక్సాస్ రీజియన్ మహిళా టెన్నిస్ ప్లేయర్‌గా 18వ ర్యాంక్, ఐటిఎ/ఎన్‌సిఎఎ నేషనల్ ర్యాంకింగ్ సాధించిన మొదటి ప్లేయర్‌గా చరిత్రలో నిలిచారు. ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడలో సహజ రాణిస్తున్నారు. ఐటీఎఫ్ 2023 టైటిల్, ఐటిఎఫ్ సింగిల్స్ టైటిల్స్(2021-2022) సాధించారు. వచ్చే నెలలో చైనాలో జరిగే బిలీజియన్ కింగ్ కప్ ప్రపంచస్థాయి పోటీలకు భారత్ తెలంగాణ నుండి ప్రాతినిధ్యం వహించనున్నారు.



టెన్నిస్ క్రీడ సంపన్నుల క్రీడ, శిక్షణ చాలా ఖర్చుతో కూడుకున్నది. సంవత్సరానికి కనీసం 30లక్షలు ఖర్చు అవుతంది. మద్యతరగతికి చెందిన సహజలో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికి ఆర్థిక వనరుల అవసరం ఎక్కువగా ఉంది. అంతర్జాతీయ టోర్నీలు ఆడడం ఖర్చుతో కూడుకున్న పని, ఈ ఇబ్బంది వల్లే ఆరంభంలో సహజ ఎక్కువ టోర్నీల్లో ఆడలేకపోయారు. స్పాన్సర్లు లేకపో వడంతో ఆర్థికంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయి .ఆర్థిక అండ లభిస్తే, మెరుగైన ఫలితాలు సాధిస్తాననే నమ్మకం సహజలో ఉంది. స్పాన్సర్లు ముందకు వచ్చి, సహజకు అండగా నిలబడితే మన ఖమ్మం, తెలంగాణ నుండి జాతీయ స్థాయికి ఎదిగిన ఈ ఆణిముత్యం అంతర్జాతీయ స్థాయిలో టెన్నిస్ రంగాన్ని శాసిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత..!

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలో శుక్రవారం పోలీసులు గంజాయి పట్టుకున్నారు. భద్రాచలం మీదుగా హైద్రాబాద్‌కు బొలేరో వాహనంలో తరలిస్తున్న గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పోలీసులు పట్టుకున్నారు. 66 కేజీల గంజాయి పట్టుకున్నట్లు తెలిసింది. 32 ప్యాకెట్ల రూపంలో దొరికినట్లు సమాచారం. దీని విలువ సుమారు రూ.17లక్షలు అంచనా ఉండవచ్చునని తెలుస్తోంది. గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పోలీసు శాఖ అధికారికంగా ఎటువంటి ప్రకటన జారీ చేయలేదు.

## న్యాయసేవ సంస్థ డిఫెన్స్ కౌన్సిల్లో ఉద్యోగ అవకాశాలు

**ఖమ్మం లీగల్, మార్చి22, ప్రభాతవార్త:-**
ఖమ్మంజిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆద్వర్యం లో నడుస్తున్న డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయంలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీ నిమిత్తం ప్రకటన విడుదల చేసినట్లు సంస్థ కార్యదర్శి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్‌పాషా తెలిపారు. ఆఫీసు అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, అటెండర్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన పరిమిత కాలానికి నియమించు కోనున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ మరియు దరఖాస్తు నమూనా తదితర వివరాలను ఖమ్మంజిల్లా కోర్టు వెబ్‌సైట్‌లో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 26వరకు పోస్ట్ లేదా కొరియర్ ద్వారా మాత్రమే దరఖాస్తులు పంపాలని తెలియజేశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

### -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

**భద్రాచలం ప్రభాతవార్త:**



2024-25 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలకు అర్హులైన పురుషులు, మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరమునకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం తన ఛాంబర్‌లో డిగ్రీ ప్రవేశమునకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన ప్రిన్సిపాల్‌ల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024-25 విద్యాసంత్సరమునకు గాను తెలంగాణ రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలకు పురుషులు, మహిళా అభ్యర్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరమునకు ప్రవేశం కల్పించుటకు, గురుకులాల కార్యదర్శి హైదరాబాద్ వారు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలియజేసినందున వారి ఆదేశానుసారం భద్రాద్రి, ఖమ్మం జిల్లాలోని గురుకుల డిగ్రీ కళాశాలలు మణుగూరు(పురుషులు) , కొత్తగూడెం(మహిళలు) దమ్మపేట పివి ప్రాజెక్టు(మహిళలు), ఖమ్మం(మహిళలు) కళాశాలలో చేరుటకు ఆసక్తిగల అభ్యర్థులు అనగా ఈ విద్యా సంవత్సరం ఇంటర్ మే 2023-24 పరీక్షకు హాజరుగు విద్యార్థులు, ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఆయన అన్నారు. అలాగనే దరఖాస్తు చేయు విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల వార్షిక ఆదాయం సంవత్సరంకు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారికి రూ.1,50,000, పట్టణ ప్రాంతానికి చెందిన వారికి రూ.2,00,000 లోపు ఆదాయం కలిగి ఉండాలని, ఇంటర్ విద్యార్హతలో తప్పనిసరిగా 40శాతం మార్కులు పొంది ఉండాలని, అభ్యర్థులు వారి దరఖాస్తులను అంతర్జాలంలో సమర్పించుటకు ఆన్లైన్ వెబ్సైట్‌ను సందర్శించి వారి వివరాలను పొందుపరిచి, అలాగనే ఆసక్తి ఉన్న కళాశాలను ఎంచుకోగలరని ఆయన అన్నారు. కావున అర్హులైన అభ్యర్థుల నుండి తమ దరఖాస్తుల స్వీకరించు ఆఖరి తేదీ 12.04.2024 వరకు కలదని, ప్రవేశ పరీక్ష తేదీ 28.04.2024న జరుగునని, ఇట్టి విషయాన్ని అభ్యర్థులు దృష్టిలో ఉంచుకొని త్వరితగతిన దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుమికి వెంకటేశ్వర రాజు, రీజినల్ కొర్డినేటర్, ఖమ్మం రీజియన్ కే.నరేందర్, ఏవో ఆరసీవో కార్యాలయం, బీ.కృష్ణ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం ఏవో, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీ.స్వప్న, బి.రాజేశ్వరి, బి.రోజా, కే.మానస తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

**క్రైం ఖమ్మం, మార్చి22, ప్రభాతవార్త:-**



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర పోలీస్ బలగాలు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్‌పోస్టులు వద్ద వాహనాలు రాకపోకలను నిలిపివేసి తనిఖీలకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో మంత్రి పోలీసులకు పూర్తిగా సహకరించారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఈ ప్రక్రియ నిరంతరం జరుగుతుంది.

## బొగ్గు ఉత్పత్తి లక్ష్యసాధనకు యాంత్రికశక్తి అవసరం

### - అధిక ఉత్పత్తికి అవసరమైన అన్నివనరులు వినియోగించాలి
### - సింగరేణి సంస్థ డైరెక్టర్(పీఅండ్‌పీ) జి.వెంకటేశ్వరరెడ్డి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 22 ః**



ప్రతి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి శ్రామిక శక్తితో పాటు యాంత్రికశక్తి కూడా ఎంతో అవసరమని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీఅండ్‌పీ) జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 నందు సుమారు రూ.4.49కోట్ల విలువగల అత్యాధునిక వీల్‌లోడర్‌ను ప్రారంభించి మాట్లాడారు. అధిక ఉత్పత్తికి అవసరమైన అన్నిరకాల వనరులను వినియోగించుకోవాలని, అందుకు యాజమాన్యం కూడా ఆమోదం తెలుపుతుందన్నారు. నూతనంగా పీకేఓసీ-2లో ఏర్పాటుచేసిన లోడర్ సౌకర్యాలు సద్వినియోగపరుకుంటూ ఏరియా నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఏరియా కార్మికులు, యూనియన్ల నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. అనంతరం ఆయన పీకేఓసీ-4ను సందర్శించి కంటీన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా ఇంజనీరు ఎం. నర్సిరెడ్డి, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, ప్రాజెక్టు మేనేజర్ రాంబాబు, ప్రాజెక్టు ఇంజినీరు వీరభద్రుడు, ఓసీ-4 మేనేజర్ రమణారెడ్డి, సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, సర్వే అధికారిచిట్టా శ్రీనివాస్ పాల్గొన్నారు.

## లే-అవుట్ల అనుమతులు నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి

### అధికారుల జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, మార్చి22, ప్రభాతవార్త:-**



టిఎస్‌బిపాస్ విధానం ద్వారా నిర్మాణ అనుమతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ణీత సమయంలోగా ఆమోదించడం జరుగు చున్నదని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటి సమావేశాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ సురబీతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 13 దరఖాస్తులను పరిశీలించారు. నిబంధనల మేరకు సమర్పించబడిన దరఖాస్తులను కమిటి ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్ల అనుమతులను నిర్ణీత గడువులోగా, నిబంధనల మేరకు పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో లే-అవుట్ల ఆమోదం కొరకు రెవిన్యూ, విద్యుత్, ఇర్రిగేషన్, రోడ్లు, భవనాల, టౌన్ ప్లానింగ్ తదితర అనుబంధ శాఖల నుండి అనుమతులకై సమరి ్పంచిన దరఖాస్తులను ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయి స్థల పరిశీలన చేసిన మీద 21రోజులలోపు అనుమతులను జారీ చేయాలని, తదనుగుణంగా జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించడం జరుగుతుందని అన్నారు. గ్రీనరీ కొరకు కేటాయించిన స్థలాన్ని వెంటనే స్వాదీనపర్చుకొని మొక్కలు నాటాలన్నారు. లేఅవుట్ డెవలపర్స్ కూడా నిబంధనల మేరకు చట్ట బద్ధంగా సమగ్ర ప్రణాళిక బద్ధంగా ల్యాండ్ డెవలప్‌మెంట్ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యామ్‌ప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి.గణేష్, జెడ్పిసిఈవో వినోద్, డిటిసిపిఓ ప్రసాద్, టిపిఓ వికాస్, రెవిన్యూ ఇరిగ్రేషన్, మున్సిపల్ విద్యుత్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలి

**శాలివాహనుడి జయంతి వేడుకల్లో**

**రిటైర్డు డిఐజి పూర్ణచంద్రరావు**

సత్తుపల్లి, మార్చి 22, ప్రభాతవార్త: భారతదేశాన్ని పాలించిన రాజులలో గొప్పవాడుశాలివాహనుడు కుమ్మరుల ముద్దుబిడ్డ అని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని, విదేశీ రాజుల గుండెల్లో నిద్ర పోయిన సింహ స్వప్నమని , శాలివాహనుడిని స్పూర్తిగా తీసుకొని కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ రిటైర్డ్ డిఐజి జె. పూర్ణచంద్రరావు పిలుపునిచ్చారు. శాలివాహన ఎంప్లాయ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాదు రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాదు ట్యాంక్ బండ వేదికగా శుక్రవారం శాలివాహనుని జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శాలివాహన సేవా అధ్యక్షులు డా. రవి శంకర్ అధ్యక్షతన వహించగా, ముఖ్య అతిధిగా రిటైర్డు డిఐజి పూర్ణ చంద్రరావు హాజరై శాలివాహనుని పాలన నేటి యువతరం కుమ్మరులు స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుమ్మరి కులంలో జన్మించిన శాలివాహనుడు రాజ్యం ఏలడం ఆదర్శనీయమని తెలంగాణ కమ్మరి సంఘం 880/ 2014 రాష్ట్రశాఖ



తెలంగాణ ఎకనామిక్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య అన్నారు. శాత వాహనులే శాలివాహనులని దక్షిణ భారతదేశం పాటించడంతో ఉజ్జయినిని రాజధానిగా చేసుకొని ఉత్తర భారత దేశాన్ని పాలించిన విక్రమార్కుడిని ఓడించగా, బారత దేశం అంతా శాలివాహనుని ఏలుబడిలోకి వచ్చిందన్నారు. శాతవాహనులు కోటి లింగాలను, ప్రతిష్టానపురంను, ధాన్య కట్కంను రాజధానుల చేసుకొని 400 సంవత్సరాలుగా 32 మంది రాజులు పాలించారని ఆయన అన్నారు. వీరిలో హాలుడు, గౌతమి పుత్ర శాతకర్ని, కులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ని ముఖ్యులని స్త్రీల అభివృద్ధికి, సంక్షేమానికి అత్యంత గౌరవం ఇచ్చారని కనకయ్య అన్నారు. శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురు శాలివాహన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మరి సంఘం రాష్ట్ర నాయకులు నడికుడి జయంతరావు, బందారు భిక్షపతి, ఎం. శివానంద్, గరిపెల్లి మహేందర్, సేవా ఎద్యుకేషన్ ట్రస్టు మోహన్‌రావు, దశరథరావు, సైదయ్య, రాము, ప్రజాపతి, నేదునూరి సరిత కుమారి, కృష్ణ తితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల దాహార్తి తీర్చిన పంచాయతీ అధికారి

పినపాక, మార్చి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని గల ఎనిమిది వలస ఆదివాసీ గ్రామాల సమస్యలపై మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా శుక్రవారం టి.కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల ఉమేష్ చంద్ర నగర్ వలస ఆదివాసీ గ్రామంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పర్యటించారు. కొంతకాలంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన తాగునీటి సమస్యను తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు మడివి రమేష్ చేత తెలుసుకున్న ఆయన తాగునీరు అందించే ప్రయత్నం చేశారు. అనంతరం గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అంగన్‌వాడీ కేంద్రం నుంచి తల్లులకు బాలింతలకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అంతేకాకుండా గ్రామంలో నెలకొన్న మరో సమస్య అయిన విద్యుత్ దీపాలు ఏర్పాటు నిమిత్తం రెండు సోలార్ లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పనులు సైతం ప్రతిరోజు చేపడతామని తెలిపారు. అనంతరం ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ మాట్లాడుతూ ఆదివాసీ సమస్యలను గుర్తించి స్పందించిన మండల పంచాయతీ అధికారి గ్రామం



తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పిట్టతోగు గ్రామంలోని స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎంపిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన

**పోలింగ్ స్టేషన్ల పరిశీలన**

చింతకాని, మార్చి 22, ప్రభాతవార్త: పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలని జడ్పి సిఇఓ రామకోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని నాగులవంచ, చింతకాని, పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలను అవసరమున్న చోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్‌లో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు.



ఫ్యాన్లు, లైట్లు సరిపోను ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా పరంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే వాల్ ఏర్పాటు చేయాలన్నారు. స్వీప్ కార్యాచరణలో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు రాయించాలన్నారు. భద్రతా పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు.



ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాల చూడగానే పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేక కనిపించాలన్నారు. సందర్శించిన వారిలో తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపిడిఓ ఆర్.రామయ్య, ఎంపిఓ మల్లెల రవీంద్ర ప్రసాద్, ఎస్ఐ నాగుల్ మీరా, ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు తదితరులు ఉన్నారు.

## పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

ఖమ్మం రూరల్ మార్చి 22, ప్రభాతవార్త



కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఈశ్వర మాదారం, జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, పెరిక సింగారం, మండల ప్రాథమిక పాఠశాల, జుజ్జుల్‌రావుపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించారు. పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేని చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరం ఉన్న చోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రతా పరంగా చర్యలు తీసుకోవాలని కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న బట్టు

కామేపల్లి,మార్చి 22, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భట్టు నాగేశ్వరరావు ముచ్చింతలోని చిన్న జీయర్ స్వామి వారి ఆశ్రమంలో స్వామి వారిని శుక్రవారం కలిసి తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు వేద విద్య నేర్పించాలని అదే విధంగా ఆశ్రమంలో గిరిజనుల ఆరాధ్య గురువు హాతిరాం బావాజీ భవ్య మందిరాన్ని నిర్మాణం చేసి 14 కోట్ల గిరిజన జనాభా ఆత్మగౌరవాన్ని సగర్వంగా గౌరవించేలా మార్గదర్శకం చూపాలని కోరారు. దీంతో స్వామి వారు స్పందిస్తూ తప్పక ఆలోచిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా గిరిజన మోర్చా రాష్ట్ర స్పోక్ పర్సన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన భట్టు నాగేశ్వరరావుకు అనేక మంగళ శాసనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జాతీయ కోశాధికారి భట్టు వెంకన్న తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా, కవయిత్రి మొల్ల మాంబ చౌరస్తాల వద్ద శుక్రవారం పట్టణ శాలివాహన సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య ఆధ్వర్యంలో శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాన చక్రవర్తి చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తాడూరు చంద్రయ్య మాట్లాడుతూ.. యుగ పురుషుడు శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. ప్రభుత్వం కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని కుమ్మరి వృత్తిదారులకు 50 ఏళ్లకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు రెండెకరాల భూమితో పాటు కరెంటుతో నడిచే పనిముట్లను అందజేయాలని కోరారు.